

18 వ వసంతంలోకి

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





సోమవారం 23 సెప్టెంబర్ 2024 పేజీలు 9


## పేద ప్రజల పట్ల
# హైడ్రా కర్కశం

## కూకట్‌పల్లిలో హైడ్రా కొరడా

- నల్లచెరువు ఎఫ్ టీఎల్ పరిధిలో కూల్చివేతలు
- భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు
- ఓ మహిళ కన్నీళ్ల మధ్య హైడ్రా అధికారులను, తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలు
- సమయం ఇవ్వాలని కాళ్లు పట్టుకున్న కనికరించని అధికారులు

మిగతా 2లో







కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నల్లచెరువు ఎఫ్ టీఎల్ పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్(హైడ్రా) కూల్చివే తలు చేపట్టింది. ఆదివారం తెల్లవారు జామునే అధికారులు కూల్చివేతలు ప్రారంభి ంచారు. కూల్చివేతల సమ యంలో ఎలాంటి ఉద్రిక్తత చోటు చేసుకో కుండా భారీగా పోలీసు బందో బస్తును ఏర్పాటు పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు

## ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత
# తప్పనిసరి

- అక్టోబర్ 2 నుంచి స్పెషల్ డ్రైవ్ జలమండలి ఎండి అశోక్ రెడ్డి వెల్లడి
- ప్రతి నల్లా వినియోగదారుల ఇంటి ప్రాంగణాల్లో. జియాలజిస్టులతో అవసరమైన సాంకేతిక సహకారం
- ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోని క్యాన్ నంబర్లపై దృష్టి
- భూగర్భ జలాలు పెంపొందించేందుకే సరికొత్త ప్రణాళికతో జలమండలి సిద్ధం





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అత్యంత వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరం కాంక్రీట్ జంగిల్గా మారుతూ వాన చినుకు నేలలో ఇంకే పరిస్థితి లేకపోవడంతో ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలను పెంపోందించే దిశగా జలమండలి అడుగులేస్తోంది. ఇటీవల వేసవిలో మహానగరానికి తాగు నీరు అందించే జలాశయాల్లో నీటి మట్టం అడుగంటడంతో అత్యవసర పంపింగ్తో డెడ్స్టోరేజీ నుంచి తరిలించి తాగు నీటి అవసరాలు తీర్చినా.. నగరంలో భూగర్భ జలాలు పడిపోవడంతో గృహ అవసరాలకు సైతం ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా భారం జలమండలిపై పడింది.

మిగతా 2లో

## నైతిక విలువలు కాపాడుకుందాం!

- అన్ని మత గ్రంథాలూ నైతిక విలువలనే బోధిస్తాయి
- సర్వమత సమ్మేళనంలో మహిళా ప్రతినిధులు నినదించారు




చార్మినార్, మేజర్ న్యూస్: సమాజంలో నైతిక విలువలను కాపాడుకోవడం ఇప్పుడు అత్యవసరమని, నేటి పిల్లలకు నైతిక విలువలను తరగతి గదినుంచే బోధించాలని, విలువలు తగ్గిపోవడం వల్లనే సొసైటీలో నేరాలు, మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని పలువురు మహిళా ధార్మిక నాయకులు ఉద్ఘాటించారు. నైతికతే నిజమైన స్వేచ్ఛ అంశంపై వివిధ మతాలకు చెందిన మహిళా నాయకులు ప్రసంగించారు. ఆదివారం నాంపల్లి

మిగతా 2లో

## తెలంగాణకే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ

నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణకే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ పండుగ అని, తెలంగాణ గ్రామీణ జీవనాన్ని ప్రతిబింబించేలా జానపదాలను పాడుతూ ఈ పండుగ జరుపుకుంటారని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. ఆదివారం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా నిజాంపేట్ లోని శ్రీనివాస్ నగర్ నందు స్ఫూర్తి ఉమెన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ప్రతీ యేటా నిర్వహించే బతుకమ్మ వేడుకల పోస్టర్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ నిజాంపేట్ కార్పొరేటర్ రాఘువేందర్‌రావుతో

మిగతా 2లో



# పేద ప్రజల పట్ల హైడ్రా కర్కశం





**మొదటి పేజి తరువాయి :** కూకట్ పల్లిలోని నల్లచెరువు మొత్తం 27 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. నల్లచెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లలో 7 ఎకరాలు ఆక్రమణలకు గురైనట్లు గుర్తించామని హైడ్రా అధికారులు తెలిపారు. కొద్ది రోజుల క్రితమే నల్లచెరువు ఎఫ్ టీఎల్ పరిధిలో కబ్జాకు గురైన ప్రాంతాలను పరిశీలించి పూర్తిస్థాయి నివేదికను తయారు చేశామని హైడ్రా అధికారులు తెలిపారు. నల్ల చెరువు సర్వేనెంబర్ 66, 67, 68, 69 నివాసం ఉన్న భవనాలను మినహాయించి మిగతా 16 షెడ్లను కూల్చివేశామన్నారు. చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

**సమయం ఇస్తే వెళ్లిపోయేవాళ్లం బాధితులు ...**

కూకట్ పల్లి నల్లచెరువు వద్ద కూల్చివేతల సమయంలో ఇక్కడి బాధితులు కన్నీరుపెట్టుకున్నారు. తన కుమారుడు 50 లక్షలతో బెస్ట్ వింటేజ్ క్యాటరింగ్ షెడ్డు నిర్మించుకున్నాడని, సామాగ్రి తీసుకునే సమయమైన ఇవ్వాలని అధికారుల కాళ్లు పట్టుకున్న కనికరించకపోవడంతో పలువురుని కలిచివేసింది. ఒక్కొక్క రూపాయి పోగేసి, ఈ స్థలాన్ని లీజుకు తీసుకొని వ్యాపారాన్ని ప్రారంభించామని ఈ కూల్చివేతలతో రోడ్డున పడ్డామని ఆ తల్లి రోదన పలువురిని కంటతడి పెట్టించింది. 16 షెడ్ల నిర్వాహకులు సైతం

ఈ స్థలాలను లీజుకు తీసుకుని వ్యాపారం చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం సామగ్రి తీసుకువెళ్లేందుకు కూడా సమయం ఇవ్వకుండా కూల్చివే శారని కంటతడి పెట్టుకున్నారు. కన్నీళ్ల మధ్య హైడ్రా అధికారులను తెలంగాణ ప్రభుత్వాన్ని విమర్శించింది. తెలంగాణ ప్రభుత్వం పై సీఎం రేవంత్ రెడ్డి పై శాపనార్థాలు పెట్టారు. తమకు నోటీసులు జారీ చేసి, సమయం ఇచ్చి ఉంటే తామే ఖాళీ చేసి వెళ్లిపోయే వాళ్లమన్నారు. తమకు భూమిని లీజుకు ఇచ్చిన భూయజమానులు సైతం ఈ స్థలం ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లోకి రావంటూ చెప్పడంతోనే తాము లీజుకు తీసుకుని ఇక్కడ వ్యాపారాలు చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాటరింగ్ షెడ్డును ఖాళీ చేయడానికి నెల రోజులు సమయం ఇవ్వాలని బాధితులు అధికారుల కాళ్ళ మీద పడి వేడుకున్నా అధికారులు కనికరించలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే గతంలోనే వ్యాపార సముదాయాలకు నోటీసులు ఇచ్చామని అధికారులు చెబుతున్నారు.

## తెలంగాణకే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ

**మొదటి పేజి తరువాయి :**కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పువ్వులలో అమ్మవారిని చూస్తూ మహిళలంతా ఒకదగ్గర చేరి ఐకమత్యంగా ఆటలాడుతూ అమ్మవారిని కొలుస్తూ ఆడిపాడే వేడుక బతుకమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఉమెన్స్ గ్రూప్ అధ్యక్షురాలు కొడారి రమాదేవి, ఉమాదేవి, శివకుమారి, గీత, పల్లవి, రమాదేవి, మంజుల, యశస్విని, రాజేశ్వరి, చందు, లక్ష్మి, భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## బలగంగాధర్ తిలక్ చిత్రపటానికి పాలాభిషేకం



కొంపల్లి మేజర్ న్యూస్ : బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి ముఖ్యతిథిగా పాల్గొని స్వతంత్ర అమరయోధులు బలగంగాధర్ తిలక్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 200 సంవత్సరాలుగా తిష్ట వేసుకొని కూర్చున్న బ్రిటీషు వారి కబంధ హస్తాల నుండి దేశాన్ని కాపాడడానికి ప్రజలు ఇళ్లలో జరుపుకునే వినాయక పూజ గ్రామాలలో అందరు కలిసి వీధులలోకి వచ్చి ఒకే చోట ప్రజలను ఏకం చేసి బ్రిటిష్ వారిని దేశం నుండి తరిమికొట్టడానికి గణేష్ ఉత్సవాలను ప్రారంభించిన స్వతంత్ర సమర యోధులు బాల గంగాధర్ తిలక్ అని అన్నారు. ఈరోజు కులాలకు అతీతంగా ప్రతి బస్తిలలో హిందువులలో కనీసం చైతన్యం వచ్చింది అంటే తిలక్ కారణం అని, వారిని స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం సంతోషంగా ఉందన్నారు. భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో వివిధ వినాయక మండపాలవద్ద వైభవంగా పాలాభిషేకం నిర్వహించడం జరిగిందని తెలిపారు. భగవద్గీత జాగరణ ఫౌండేషన్ అధ్యక్షులు గుడ్ల జగదీశ్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ దుండిగల్ ఖండ కార్యవహ బి లక్ష్మారెడ్డి, శివ, నాగ శేషు, తిరుపతి రెడ్డి, సత్యాచారి, తలారి శ్రీశైలం, ప్రసాద్, బాలకృష్ణ, ఆంజనేయులు చారి తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువలు కాపాడుకుందాం!

**మొదటి పేజి తరువాయి :**మదీనా ఎడ్యుకేషన్ సెంటర్ కాన్ఫరెన్స్ హాల్ లో నైతిక విలువలను కాపాడుకోవడం ఎలా అంశంపై చర్చించారు. జమాఅతె ఇస్లామీహింద్ అసిస్టెంట్ సెక్రటరీ జుహ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జైన్ సొసైటీ ప్రవక్త రిటా సురానా, సిఖ్ స్కాలర్ భుపేందర్ కౌర్, సంత్ నిరంకారి సత్సంగ్ ఇన్ ఛార్జి బసంత్ కౌర్, సెంట్ ఫ్రాన్సిస్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రభ మల్లవరపు, కిన్నెర్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ చంద్రిక దేవి, కల్వరి ఆరాధన టీవీ వక్త రమ కిరణ్, జమాఅతె ఇస్లామీహింద్ మహిళా ప్రతినిధులు అస్రా ముహ్సినా, ఆయిషా తదితరులు పాల్గొన్నారు. నిజమైన స్వేచ్ఛ అపరాధ భావన, సామాజిక ఒత్తిళ్లు, నైతిక గందరగోళం నుండి మనకు విముక్తిని కలిగిస్తుందని జుహ అన్నారు. మితిమీరిన స్వేచ్ఛ వల్ల కోరికలకు నియంత్రణ లేకుండా పోతుందని, నైతిక విలువలన్నీ విస్మరించబడతాయని ఆమె పేర్కొన్నారు. నైతిక విలువల పతనంతో కుటుంబ వ్యవస్థ దెబ్బ తింటుందని రిటా సురాణా అన్నారు. మనమంతా నైతిక విలువలు పెంపొందించుకొంటే సమాజంలో సమానత్వం, దయ, జాలి గుణాలు పెరుగుతాయని అంతా ముక్తకంఠంతో చెప్పారు. విద్యా సంస్థల్లో విద్యార్థులకు విద్యా పరంగా సమర్ధవంతమైన జ్ఞానాన్ని అందించడమే కాకుండా నైతిక విలువలనూ బోధించాలని ప్రభ మల్లవరపు అన్నారు.

## శోభా పాటల సందడి



శోభా ఇంటర్నెషనల్ అకాడమీ ఆధ్వర్యం లో అక్కినేని శతజయంతి వేడుకలు రవీంద్ర భారతిలో జరిగా యి. అక్కినేని మధురిమలు పేరు తో సినీ యుగళ గీతలను గాయనీ గాయకులు ఆలాపించారు. సంస్థ నిర్వాహకులు గాయని శోభా రాణి ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.

**ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్**

# ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత తప్పనిసరి

**మొదటి పేజి తరువాయి :**ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా ఉండేందుకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి సరికొత్త ప్రణాళికతో ముందుస్తు కార్యాచరణకు సిద్ధమయ్యారు.

**'ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత' ..** మహాన గంలో నీటి సంరక్షణ చర్యల ద్వారా ప్రతి ఇంటా భూగర్భ జలాలను రీస్టోర్ చేసుకునే దిశగా ఇప్పటికే నల్లా కనెక్షన్ ఉన్న వారితో పాటు కొత్త కనెక్షన్ తీసుకోవాలనుకునే వారి ఇంటి ప్రాంగణంలో ఇంకుడుగుంతల ఏర్పాటు తప్పని సరి అన్న అంశంపై జలమండలి దృష్టి సారించింది. మహాత్మ గాంధీ జయంతి అక్టోబర్ 2న పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ మార్గదర్శకత్వంలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పథకంలో భాగంగా ' ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత'అనే పేరుతో స్పెషల్ డ్రైవ్ ప్రారంభించాలని నిర్ణయించింది. ఇంకుడు గుంత నిర్మించుకోవడానికి అర్హత కలిగిన జియాలజిస్టులతో అవసరమైన సాంకేతిక సహకారాన్ని జలమండలి అందించనుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీరణంలో నిర్మించే ఇళ్లలో ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి. నల్లా కనెక్షన్కు సంబంధించిన పర్మిషన్ లెటర్ లో సైతం ఇంకుడు గుంతల ఏర్పాటు షరతు ఉంటుంది. అయితే భవన నిర్మాణం సమయంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్నా.. కాలక్రమేణా దాన్ని పునరుద్ధరించుకోవడంలో ఆసక్తి చూపని వాళ్లను, మరి కొందరు అసలు ఇంకుడు గుంతలు నిర్మాణమే చేపట్టకుండానే ఇళ్లు నిర్మించుకున్నట్లు జలమండలి గుర్తించింది. **ఇప్పటికే కొనసాగుతున్న సర్వే... .** ఈ ఏడాది వరల్డ్ వాటర్ డే సందర్భంగా ఇంకుడు గుంతల సర్వే కోసం జలమండలి ఒక అప్లికేషన్ రూపొందించి అందుబాటులోకి తీసుకొచ్చింది. 300 చదరపు మీటర్లు అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న ప్రాంగణాలు గల వినియోగదారుల క్యాన్ నంబర్ల ఆధారంగా ఇంకుడు గుంతల స్థితిగతులపై సర్వే చేపట్టింది. ఈ ఏడాది 14 జూన్ నుంచి సర్వే నిర్వహిస్తోంది. మొదటి విడతలో సుమారు 42,784 గృహ సముదాయాల ప్రాంగణాలు తనిఖీ చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా సెప్టెంబర్ 18 నాటికి 25,578 ప్రాంగణాలు తనిఖీ చేయగా వాటిలో 12,446 ప్రాంగాణాలు ఇంకుడు గుంతలు కలిగి ఉన్నటు, మిగిలిన 13,132 ప్రాంగణాలు ఇంకుడు గుంతలు లేనివిగా గుర్తించింది. తాజాగా స్పెషల్ డ్రైవ్ ముమ్మరం చేసేందుకు జలమండలి సిద్దమైంది. ఇక డివిజన్ను ఒక యూనిట్గా పరిగణించి తనిఖీలు ముమ్మరం చేయనుంది. ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేస్తూ 300 చదరపు మీటర్లు, అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న బహుళ గృహ సముదాయాలతోపాటు వ్యక్తిగత గృహాల డేటా సేకరించి.. ఆ వివరాల్ని ప్రత్యేక యాప్ లో పొందుపర్చనుంది. **రెట్టింపు చార్జీలు తప్పవు!..** తమ ఇంటి ప్రాంగణాల్లో ఇంకుడు గుంతలు నిర్మించకుండా వచ్చే ఏడాది 2025 జనవరి నుంచి వాటర్ ట్యాంకర్ బుక్ చేసుకునే వినియోగదారుల నుంచి రెట్టింపు ఛార్జీలు వసూలు చేయాలని జలమండలి నిర్ణయించింది. కేవలం వినియోగదారుల ప్రాంగణాల్లో గల బోర్లలో భూగర్భ జలాలు పెంచేందుకు ఇలాంటి కఠిన నిర్ణయం అమలు పర్చేందుకు సిద్దమైంది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి మే నెల వరకు అత్యధికంగా ట్యాంకర్లు బుక్ చేసిన వినియోగదారులను ఇప్పటికే జలమండలి గుర్తించింది. మొదటగా వారి ప్రాంగణాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా ప్రోత్సహించనుంది.

**శాస్త్రీయ పద్ధతిలో ఇంకుడు గుంతల నిర్మాణం...** హైదరాబాద్ లో భూగర్భ జలాలు క్షీణత లేకుండా ఉండేందుకు శాస్త్రీయ పద్ధతిలో ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టే విధంగా జలమండలి తమ వినియోగదారులకు అవగాహన కార్యక్రమాల్ని నిర్వహిస్తోంది. ఇందుకోసం 18 ఎన్జీవోల ప్రతినిధుల్ని రంగంలోకి దింపి వినియోగదారులకు అవగాహన కల్పిస్తోంది. ఈ అవగాహన కార్యక్రమాలను కోర్సిటీతో పాటు ఓఆర్ఆర్ వరకు విస్తరించనుంది. ఇంకుడు గుంతలు, ఇంజెక్షన్ వెల్స్ కోసం ముఖ్యమైన పబ్లిక్ స్థలాలను గుర్తించనుంది. సరైన శాస్త్రీయ పద్ధతులు, భద్రతా చర్యలతో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సూచిస్తోంది.

**ఇక వినియోగదారులకు లేఖలు..** ఇంకుడు గుంతల సర్వే నివేదికల ప్రకారం ప్రత్యేక యాప్లో పొందుపర్చిన డేటా ఆధారంగా డివిజన్ స్థాయి అధికారులు తమ పరిధిలోని వినియోగదారులకు అడ్వైజరీ లేఖలు జారీ చేసే విధంగా ఆదేశాలు జారీ చేయనుంది. ఇళ్లలో ఇంకుడు గుంతలు నిర్మించడం, ఒకవేళ పాడైతే వాటికి రిపేర్ చేయడం, వాటిని మెయింటెన్ చేయాలని లేఖలో సలహాలు ఇవ్వనుంది. ఒకవేళ వినియోగదారులు పైన పేర్కొన్న సూచనలను పాటించడంలో విఫలమైతే.. వచ్చే ఏడాది నుంచి ట్యాంకర్ల బుకింగ్ సందర్భంగా రెట్టింపు ఛార్జీల భారం పడే అవకాశాలు ఉన్నాయి.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజలు తన దృూఎష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దుందిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి మంచి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద మౌలిక వసతుల కల్పనను కృూఎషిచేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ పొందిన లబ్ధిదారులు కొందరు ఇప్పటికే వారి కేటాయించిన ఫ్లాట్లలో నివసిస్తున్నారని వారికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నవీన్, ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, ఉపాధ్యక్షులు భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐషిక నాట్యం అదుర్స్





హైదరాబాద్, మేజర్ న్యూస్: చిన్నారి ఐషిక నాట్యం అందరిని ఆకట్టుకుంది. భారత్ ఆర్ట్స్ అకాడమీ వారి నిర్వహించిన గురు వందనం డాన్స్ ప్రోగ్రాం ఆదివారం రవీంద్ర భారతి హైదరాబాద్ లో జరిగిన సిరిమువ్వ ఆర్ట్ అకాడమీ నాచే విద్యాని కేతన్ నాట్యాచార్య సు దీర్ బాబు శిష్య బృూఎందం నిర్వహించిన ప్రోగ్రాంలో బొగుడమీది అనిల్ అరుణ దంపతుల గారాలపట్టి నాలుగవ తరగతి చదువుతున్న ఐషిక నాట్యం అందరిని ఆకట్టుకుంది. ఐషిక నాట్యం చేస్తున్నంతసేవు సమావే శంలో పాల్గొన్న ఔత్సాయిక ప్రేక్షకులు హర్షద్వానాలతో చప్పట్లు మ్రోగించారు.

# రాజివ్ వీకర్ సెక్షన్‌లో పర్యటించిన సెక్టిన్స్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ విజయ శాంతి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్,134, డివిజన్ రాజీవ్ వీకర్స్ సెక్షన్ లో ఆదివారం కార్పొరేటర్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చెరువులు, కుంటల్లో ఎఫ్. టి. ఎల్. పరిధిలో అక్రమంగా నిర్మించిన నిర్మానాలను కూల్చివేసేందుకు ప్రత్యేకంగా హైడ్రా ను ఏర్పరచి కూల్చివేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా కొందరు స్వార్ధ పరులు అక్రమంగా ఆక్రమించిన స్థలాలను కూలీనాలి చేసుకుంటూ స్వంతింటి కళ నెరవేర్చుకోవాలనే వారిని మోసం చేసి అమ్మడం వల్ల ఖరీదు చేసుకొని మున్సిపల్ నుండి అనుమతులను తీసుకోని చిన్నగా నిర్మించుకున్న ఇండ్లను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అప్పటికప్పుడు కూల్చివేసి నిరుపేద కుటుంబాలను రోడ్డున పడేసిన వైనం కూడా తెలుసు. ఈ నేపథ్యంలో లో ఆల్వాల్ లోని కొత్త చెరువు ఎఫ్. టి. ఎల్. పరిధిలో ఉన్నాయని రాజీవ్ వీకర్స్ సెక్షన్స్ లోని కొంత మందికి అధికారులు నోటీసులు ఇవ్వడం తో కార్పొరేటర్ పర్యటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా నోటీసులందుకున్న ఇండ్ల యజమానులను కలసి భరోసా కల్పించారు. నిరుపేదలను, వారు నిర్మించుకున్న ఇండ్ల విషయం లో ప్రభుత్వం పునరాలోచించాలని ఆమె ఈ సందర్భంగా ప్రభుత్వం లో ఉన్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు, కాలనీ వాసులు ఉన్నారు.

# మిలాద్ ఉన్ నబీ జల్సాకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



మౌలాలి, మేజర్ న్యూస్: సోమవారం మౌలాలి పిల్లి నర్సింగరావు నగర్ లో నిర్వహించబోయే 'మిలాద్ ఉన్ నబీ' ఉత్సవాలకు తప్పకు ండా హాజరవుతానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివా రం బీఆర్ఎస్ సీనియర్ నేత, తెలంగాణ ఉద్యమకారుడు మహ్మద్ ఉస్మాన్ ఆధ్వర్యంలో పలువురు మైనారిటీ నాయకు లు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానపత్రికను అందచేశారు. ఈ సందర్భం గా మైనారిటీ నాయకులు ఉస్మాన్,రజాబాయ్ స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృూఎష్టికి తీసుకు ని వెళ్ళారు. మౌలాలి గుట్టపైకి నీటిని సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన బోర్ కు త్రీ ఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. అదే విధంగా మౌలాలి గుట్టపై నుంచి ఫషీనగర్ వరకు వచ్చే వరద నీటి సమస్య పరిష్కారం కోసం ఓవర్ ఫ్లో అవుట్ లెట్ నిర్మాణం కోసం మంజూరైన 650 డయా పైప్ లైన్ పనులు త్వరగా ప్రారంభయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులకు ఫోన్ లో ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అలీమ్, పీఎన్ ఆర్ కాలనీ కి చెందిన మైనారిటీలు ఉన్నారు.

# దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం : మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్



మౌలాలి, మేజర్ న్యూస్: ప్రతి ఏటా మాదరి గానే ఈ సంవత్సరం కూడా దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించ నున్నట్లు జై భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్ తెలిపారు. జై భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి గాంధీ పార్క్ లో ఏర్పాటు చేయబోతున్న దేవీమండపం నిర్మాణానికి ఆదివారం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను గత కొన్నేళ్లుగా మల్కాజిగిరి గాంధీపార్క్ లో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇక్కడ భారీ మండపాన్ని నిర్మించి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు కొనసాగిస్తామ న్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని జగధీష్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ ఎన్.నాగేంధర్ గౌడ్, ఏ.సురేష్, కేషదాదా, ఎన్.అనిల్ గౌడ్, కోటేశ్వర్, నవీన్, శ్రీకాంత్ గౌడ్, రజనిగౌడ్, నల్లవెల్లి రాజు, సుమంత్, జ్ఞానేశ్వర్, బి.అనిల్ గౌడ్, సంకూరి సాయి, రాము, శ్రీనివాస్ గుప్తా, రామకృూఎష్ణ, భాను, అనుదీప్, అభిషేక్, అరవింద్, రాహుల్, రోహిత్, శ్రీకాంత్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన భోజనం అందుబాటులో ఉంచాలి

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భోజన ప్రియులుకు నోరూరించే వంటకాల రుచులను సరసమైన ధరలకు నాణ్యమైన భోజనం అందుబాటులో ఉంచాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మల్లంపేట్ రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్డీస్ కిచెన్ రెస్టారెంట్ ను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, కోలన్ రాజ్ మోహన్ రెడ్డి,హరి, రెడ్డీస్ కిచెన్ రెస్టారెంట్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్టడీ టూర్‌కు లక్నోకు తరలిన మేయర్, కార్పొరేటర్ల బృందం





మౌలాలి, మేజర్ న్యూస్: కార్పొరేటర్ల స్టడీ టూర్ లో భాగంగా మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ శనివారం జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, సహచర కార్పొరేటర్లతో కలిసి లక్నో, ఇండోర్ కు బయలుదేరి వెళ్ళారు. 26 వ తేది వరకూ అక్కడ వీరి పర్యటన కొనసాగుతుంది. ఈ పర్యటనలో మేయర్ తో పాటు బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 48 మంది కార్పొరేటర్లు స్టడీ టూర్ కు బయలు దేరి వెళ్ళారు. లక్నో, ఇండోర్ లలో పర్యటనకు వెళ్లిన మేయర్ ,కార్పొరేటర్లు బృూఎందం ఆయా ప్రాంతాల్లో పట్టణ పారిశుద్ధ్యం, వివిధ అభివృూఎద్ధి పనుల అమలు తీరు తెన్నులు, అక్కడి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అధ్యయనం చేయనున్నారు. ఈ నెల 26 వ తేదీన కార్పొరేటర్లు బృూఎందం నగరానికి తిరుగు పయనం అవుతారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా ఓల్డ్ విలేజ్ చౌరస్తా వద్ద జైగణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అదివారం స్థానిక కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప నిర్వహకులు కార్పోరేటర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో భాగ్యనగర గణేష్ ఉత్సవ కమిటీ కాప్రా కన్వీనర్ రేగిళ్ల సతీష్ రెడ్డి,నా యకులు పవన్ కుమార్,కొప్పుల కుమార్,జగదీష్,ప్రవీణ్,కొప్పుల నాగరాజు, తరుణ్,వరుణ్, అరుణ్,నితిన్ ,మధు,సింగం రాజు,శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్ పార్కులో గల హెల్త్ కేర్ సెంటర్ లో గచ్చిబౌలి ఒమేగా హాస్పిటల్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, కంటి, దంత, రక్తపోటు, షుగర్, పల్స్, ఈసీజీ, 2డీ ఎకోతో పాటు మహిళలకు ప్యాప్స్మియర్, మోమోగ్రఫి మొదలగు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 175 మందికి వైద్యసేవలు అందించారు. వైద్యులు డాక్టర్ నిహాలా షరీన్ (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ సాయితేజ ( ఆంకాలజిస్ట్ ), డాక్టర్ అనుష (డెంటల్) డా ప్రసాదరెడ్డి స్మార్ట్ విజన్ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు అని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కావున, కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సీతారామయ్య, సుమన్ రెడ్డి, మంగపతి,సురేష్,శేఖర్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, వాణి సాంబశివరావు అమ్మయ్య చౌదరి, మల్లేస్వరి, నూతక్కి పూర్ణచంద్రావు మరియు హాస్పిటల్ ప్రతినిధులు అనురాగ్, వెంకటేష్, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాందేవ్ రావు ఆసుపత్రి వైద్యులు వైద్యసేవలు అందించడంలో

# ముందు నిలవడం హర్షణీయం

### కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్;రాందేవ్ రావు ఆసుపత్రి వైద్యులు వైద్యసేవలు అందించడంలో ముందు నిలవడం హర్షణీయం అని కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాసరావు అన్నారు. బాలానగర్ డిసిపి సబ్ డివిజన్ లోని ఎనిమిది పోలీసు స్టేషన్లలో గల పోలీసు సిబ్బందికి రాందేవ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో యాన్యువల్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 6 గంటలకు కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్, సనత్ నగర్, బాలానగర్, కూకట్ పల్లి, కెపిహెచ్బి, జీడిమెట్ల, బాచుపల్లి, జగద్గిరిగుట్ట స్టేషన్లలోని ఏసిపి క్యాడర్ నుండి కానిస్టేబుళ్ల వరకు ఉన్న అన్ని విభాగాల వారికి ఈ మెగా వైద్య శిబిరంలో ఉచితంగా అన్ని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు కంటి పరీక్షలు, బోన్ మినరల్ డెన్సిటీ, బిఎం ఐ, న్యూట్రిషనల్ అసెస్మెంట్ వంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంపై కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో ముందు టారని, విధినిర్వహణలో కర్తవ్యంలలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలనారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పోలీసులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు రాందేవ్ రావ్ హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ ను శాలువా పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ, సమాజంలో భద్రతకై పోలీసు శాఖ అహర్నిశలు శ్రమిస్తారని అలాంటి పోలీసు శాఖ వారి ఆరోగ్య భద్రత కోసం ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు తమ సేవలను అందించడంలో రాందేవ్ రావు ఆసుపత్రిలో ఎల్లప్పుడు ముందుంటుంది అన్నారు. కరోనా సమయంలో పోలీసు శాఖ వారు ఈ సమాజానికి చేసిన సేవ చిరస్మరణీయమన్నారు. సమాజంలోని ఏ పౌరునికి ఎలాంటి కష్టం వచ్చినా మొదటిగా సంప్రదించేది పోలీస్ శాఖ అని అన్నారు. సమస్యను పరిష్కరించడంలో ఎన్ని అవాంతరాలు కష్టనష్టాలు ఎదురైనా కూడా సమస్యను పరిష్కరించడమే తమ అంతిమధ్యయంగా పోరాడే అంత గొప్ప పోలీసు శాఖ వారికి నేడు ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేయడం అనేది ఎంతో ఆనందాన్ని కలుగజేసే విషయమని పేర్కొన్నారు. ఇటువంటి గొప్ప అవకాశాన్ని రాందేవ్ రావ్ హాస్పటల్ కు ఇచ్చినందుకు కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు, బాలానగర్ ఏసిపి హనుమంతరావుకు ప్రత్యేకంగా కృాఎతజ్ఞతలు తెలిపారు. ఏసీపి హనుమంతరావు ఈ మెగా వైద్య శిబిరం పర్యవేక్షించి సమాజానికి ఇంత మంచి ఆరోగ్య సేవలను అందిస్తున్న రాందేవ్ రావు హాస్పిటల్ ను కొనియాడారు. రాందేవ్ రావ్ హాస్పటల్ కన్సల్టెంట్ డాక్టర్స్ డ్యూటీ డాక్టర్స్ నర్సులు అడ్మిన్ మేనేజర్స్ అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృాఎషి చేసిన మెగా వైద్య శిబిరం రాందేవ్ రావ్ హాస్పిటల్లో నిర్వహించడం ఆనందంగా ఉందని హాస్పిటల్ యాజమాన్యం విక్రమ్ దేవ్ రావ్, మీరా రావు, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఇన్స్పెక్టర్ కె. ముత్తు, కెపిహెచ్బి ఇన్స్పెక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, బాచుపల్లి ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావు, అల్లాపూర్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ కే. క్రాంతి కుమార్, జీడిమెట్ల ఇన్స్పెక్టర్ జి.మల్లేష్, బాలానగర్ ఇన్స్పెక్టర్ పి. నవీన్ కుమార్, సనత్ నగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



## 'రాగరాగిణి' అక్కినేని శతజయంతి వేడుకలు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :విభిన్నపాత్రల్లో ప్రతిభావంతంగా నటించి సినీవినీలాకాశంలో తనదైన ముద్రవేసిన సినీనటుడు పోలాప్రగడ జనార్ధనరావు(జెన్నీ) అని రాగరాగిణి సిస్టర్స్ ఎంవీరమణకుమారి, ఎంవీ సుబ్బలక్ష్మిలు పేర్కొన్నారు. మైమ్ ఆర్టిస్టుగా కీర్తిసోపానం ప్రారంభమైందని తెలిపారు. 400పైగా సినిమాల్లో నటించిన జెన్నీ గొప్పనటుడని రాగరాగిణి సిస్టర్స్ అభినందించారు. ఇసిఐఎల్‌లో 32యేళ్ళపాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని, 500 టీవీ సీరియల్స్500కు పైగా మైమ్ షోల్లో కూడా ఆయన పాల్గొన్నారు. 50కు పైగా కథానికలు రాసి రచయితగా పేరు తెచ్చుకున్నారు జెన్నీ.హాస్యనటుడుగా, క్యారెక్టర్ యాక్టర్‌గా ముద్రవేసారు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, ఉస్మానియా, ఆంధ్రా యూనివ ర్శిటీల్లో సన్మానం పొందారు. ఏపీ నంది అవార్డ్సు కమిటీ జూరీ మెంబర్‌గా బాధ్యతాయుతపదవిలో రాణించారు. దేశవ్యాప్తంగా ఎన్నో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల నుండి జెన్నీ బోల్డన్ని బహుమతులను, అవార్డులను అందుకున్నారు. సినీ,టీవీ, రేడియో,మైమ్, రచయిత,నటులుగా .. బహుముఖ ప్రజ్ఞాశాలి జెన్నీకి అక్కినేనినాగేశ్వరరావు శతజయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఘనంగా సత్కరించనున్నట్లు రాగరాగిణి సిస్టర్స్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బుధవరాం,సెప్టెంబర్ 25న త్యాగరాయగానసభలో జెన్నీకి ఆత్మీయ సత్కారం చేయబోతున్నట్లు రాగరాగిణి సిస్టర్స్ ఎంవీ రమణకుమారి,ఎంవీ సుబ్బలక్ష్మిలు తెలిపారు. ఈ సందర్భంగా సినీసంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## లక్నో పర్యటనలో హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయ లక్ష్మి తో పాటు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేటర్ల బృాఎందం లక్నోలో అధ్యయన యాత్ర చేస్తున్నారని హస్తినాపురం కార్పొరేటర్ భానోత్ సుజాత నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్యంగా ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం హైదరాబాద్ నగరంలో ప్రజల సౌకర్యవంతమైన జీవితాన్ని గడపడానికి ట్రాఫిక్ పారిశుద్ధ్యం పై అవగాహన తెచ్చుకోవడం మౌలిక వసతులు మెరుగుపరచుకోవడానికి లక్నో నగరం చేస్తున్న మెలుకవలను తెలుసుకోవడం మన హైదరాబాద్ నగరంలో వాటిపై అధ్యయనం చేసి ప్రవేశపెట్టడం ముఖ్య ఉద్దేశమని కార్పొరేటర్ భానుత్ సుజాత నాయక్ తెలిపారు.

## కానిస్టేబుల్ సాయికుమార్‌కు ఘన నివాళులు



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. బోరబండ పీఎస్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.సాయికుమార్ ఈ నెల 20న డ్యూటీలో ఉండగా హార్ట్ ఎటాక్‌తో ఆకస్మితంగా మృతి చెందాడు. ఈ మేరకు పీఎస్ ఎదురుగా ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సంతాప సభలో బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియూద్దీన్ ఇన్స్‌పెక్టర్ వీరశేఖర్‌తో కలిసి సాయికుమార్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకముందు రెండు నిమిషాలు మౌనం పాటించి సాయికుమార్ అమర్‌రహే అంటు పీఎస్ సిబ్బంది, స్థానిక కంగ్రేస్ నాయకులు నినాదాలు చేశారు. అనంతరం బాబా మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసు అను పధానికి సాయికుమార్ ఒక ఉదాహరణగా నిలుస్తు తన డ్యూటీని నిర్వర్తిహించడం ఎంతొ గొప్ప విషయం అని గుర్తు చేశారు. తన రెండు నెలల గౌరవ వేతనాన్ని సాయికుమార్ కుటుంబ సభ్యులకు అందజేయాలని నిర్ణయం తీసుకున్న బాబా ఫసియుద్దీన్ ఎస్‌హెచ్ఓ వీరశేఖర్‌కు చెక్కును అందజేశారు. ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ రహ్మత్‌నరగ్ ఔట్ పోస్ట్‌లో అలాగే బోరబండ పీఎస్ ఏర్పాటు అయిన నాటి నుండి ఇక్కడ తన సమయ అనుసారము డ్యూటీ చేయడంతో పాటు వివాదాలకు దూరంగా ఉంటు తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తులసి రాం నాయక్, సిబ్బంది, స్థానిక కాంగ్రేస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆక్యుపంక్చర్ వైద్య మెడికల్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలి

## తెలంగాణ ఆక్యుపంక్చర్ ఆక్యుప్రెషర్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ (తాప) నేతల డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం 2019లో ఆక్యుపంక్చర్ వైద్యాన్ని గుర్తించినందున, రాష్ట్రంలో ఈ వైద్య అభివృద్ధికి తెలంగాణ ఆక్యుపంక్చర్ మెడికల్ కౌన్సిల్ ఏర్పాటు చేసి చేయూతనందించాలని తెలంగాణ ఆక్యు పంక్చర్ ఆక్యుప్రెషర్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ( తాప) నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన ఆక్యుపంక్చర్ వైద్యులతో కలిపి రాష్ట్రస్థాయి సమావేశాన్ని అసోసియేషన్ నేతలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ సుధీర్, ప్రధాన కార్యదర్శి పి ఏ సాగర్ లు ఇతర నేతలతో కలిసి మాట్లాడారు. ఆక్యుపంక్చర్ వైద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పరిస్థితే, తెలంగాణలో పేదలకు తక్కువ ఖరీదుకు వైద్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ వైద్యం, దేశంలో మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాల గుర్తింపు వైద్యంగా కొనసాగుతున్నదని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఆక్యుపంక్చర్ వైద్యాన్ని గుర్తించాలని కోరినందున, ప్రస్తుత తన ప్రభుత్వం లో రాష్ట్ర గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఈ వైద్యానికి తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఏర్పాటు చేస్తే అల్లోపతి, హెూమియోపతి, ఆయుర్వేదం వంటి వైద్య చికిత్సల మాదిరే దీనికి అధికార గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ వైద్యంలో మందులు, దుష్ప్రభావాల అవకాశము లేనటువంటి ప్రకృతి సంబంధిత వైద్యంగా తెలిపారు. ఈ తరానికి ఎకో ఫ్రెండ్లీ ట్రీట్మెంట్ గా కొనసాగనున్నదని పేర్కొన్నారు. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఈ వైద్య అభివృద్ధి కోసం తెలంగాణ ఆక్యుపంక్చర్ మెడికల్ కౌన్సిల్ ఏర్పాటు చేసి గుర్తింపు నివ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నేతలు డాక్టర్ గోపిరెడ్డి ,డాక్టర్ త్రివిక్రమ్, డాక్టర్ రాకేష్ జైస్వాల్, డాక్టర్ సంగాల రవీంద్ర, డాక్టర్ జే పురుషోత్తం, డాక్టర్ ఎస్ నారాయణ, డాక్టర్ సుభాష్ ,డాక్టర్ అనిల్ కుమార్ వాసిరెడ్డి, డాక్టర్ అభిషేక్ కటారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రాజకీయ పార్టీలలో బిజెపి సభ్యత్వంలో మొదటి స్థానం

### పి. రవి ప్రసాద్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

సీతాఫలమండి మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ సభ్యత్వంలో భాగంగా ఆదివారం రోజున బౌద్ధ నగర్ డివిజన్లో పలు బస్తీలలో మరియు వ్యాపారవేత్తలతో ,ఆన్లైన్ ద్వారా సభ్యులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రవి ప్రసాద్ గౌడ్ సభ్యత్వం. చేయించారు. గతంలో బౌద్ధ నగర్ డివిజన్లో ఉన్న 4500 సభ్యులు ఉండగా ఈసారి పదివేల మందిని డివిజన్లో చేర్పించే దిశగా బూత్ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులతొ పూర్తి చేస్తానని రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు గత అనేక పర్యాయములు కూడా డివిజన్లో బిజెపి సభ్యత్వాలు నగరంలోనే బౌద్ధ నగర్ బిజెపి ముందు వరుసలో ఉందని. క్రియాశీల సభ్యులను కూడా అత్యధికంగా చేర్పిస్తామని తెలిపారు.
సభ్యత్వ నమోదు కార్యక్రమంలో.. దత్తు. నేతి సత్యనారాయణ. ఎన్.ఎస్.



అజయ్. చిలకల సురేష్. సిహెచ్ వేణుగోపాల్.ఎం. వి.లక్ష్మణ్. బైరి సురేష్. గజరాజు పాల్. పవన్ నాయుడు. తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో సమాజ్వాదీ పార్టీకి మంచి అవకాశాలు



సోమాజిగూడ/ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో సమాజ్వాది పార్టీకి రాజకీయంగా మంచి అవకా శాలు న్నాయని సోషల్ యాక్టివిస్ట్, ఎనలిస్ట్ దండుబోయిన నిత్య కళ్యాణ్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్కు చెందిన ఆయన ఆదివారం లక్నోలో యూపీ మాజీ ముఖ్యమంత్రి, సమాజవాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కళ్యాణ్ యాదవ్ మాట్లాడుతూ యూపీలో మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకున్నట్లే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా భారీ ఎత్తున స్థానాలు గెలుచుకొని అధికారాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు. హైదరాబాద్ నగరంలో పెద్ద ఎత్తున యాదవ్ కమ్యూనిటీ నేతలు ఉన్నారని వారికి ఇతర పార్టీల్లో మంచి అవకాశాలు రావడం లేదని సమాజ్వాదీ పార్టీ ద్వారా వారికి అవకాశాలు కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆయనకు వివరించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల నాటికి నగరంలో, అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణ వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయవచ్చునని వివరించారు. చాలా మంది యువత సమాజ్ వాది పార్టీలో చేరేందుకు ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణా మాదిగ దండోరా ఫౌండర్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావ్ కూడా పార్టీలో చేరారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా దానిని వందశాతం పార్టీకోసం ఉపయోగ పడేలా కృషి చేస్తామని అన్నారు.

## అన్నమయ్య కళాసమితి తృతీయ వార్షికోత్సవం..



ముషీరాబాద్, మేజర్ న్యూస్ ః అన్నమయ్య కళాసమితి (నకిరేకల్) తృతీయ వార్షికోత్సవం త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు. మ్యూజిక్ టీచర్ గండేపల్లి .సుమలత ఆధ్వర్యంలో కళాసమితి విద్యార్థినీ విద్యార్థులచే సంగీత కచేరి నిర్వహించారు. ఈ సందర్భంగా కూచిపూడి నృత్యాలను కూడా విద్యార్థులు ప్రదర్శించారు.తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు టీవీ అశోక్కుమార్ పాల్గొన్నారు. 90మంది కళాకారులు పాల్గొన్నారు.ప్రముఖ సినీగేయరచయిత సుద్దాల అశోక్తేజా,వంశీ అధినేత వంశీరామరాజు, డా.రాంచంద్రమూర్తి వైద్యుల, సంగీత విద్వాంసులు గరికపాటి ప్రభాకర్, రవివర్మ, అక్కిరాజు సుందర రామకృష్ణ.వెల్లంకి మాధవి పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ శిక్ష అనుభవించక తప్పదు : వల్లారపు శ్రీనివాస్



**- లడ్డు వివాదంపై వల్లారపు శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు - పాలించే వారికి పాపభీతి ఉండాలి : వల్లారపు**

సీతాఫలమండి మేజర్ న్యూస్ :అర్హత లేని వారిని గుడిలో అపాయింట్ చేసిన మాజీ సీఎం జగన్.పవిత్రమైన లడ్డూలో జంతు కొవ్వు పదార్థాలు తీవ్ర అపచారం.జగన్ చర్యల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి.కలుషిత నెయ్యి సరఫరాపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలి.పరమ పవిత్రమైన తిరుపతి లడ్డు వివాదం అత్యంత బాధాకరమని, లడ్డూ తయారీలో జంతు కొవ్వును వాడారనే విమర్శలు భక్త సమాజాన్ని తీవ్రంగా కలచివేస్తుందని, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ దీనిపై శిక్ష అనుభవించక తప్పదని వల్లారపు శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## నాణ్యమైన భోజనం అందుబాటులో ఉంచాలి

### డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భోజన ప్రియులుకు నోరూరించే వంటకాల రుచులను సరసమైన ధరలకు నాణ్యమైన భోజనం అందుబాటులో ఉంచాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మల్లంపేట్ రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్డీస్ కిచెన్ రెస్టారెంట్ ను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, కోలన్ రాజ్ మోహన్ రెడ్డి,హరి, రెడ్డీస్ కిచెన్ రెస్టారెంట్ యజమానులు పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో అక్టోబర్ 9న గో ధ్వజ్ స్థాపన భారత్ యాత్ర 2024

### గో ప్రేమికులందరూ ఆహ్వానితులే



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : రవీంద్ర భారతి వేదికగా ముకుందానంద బ్రహ్మచారిజి, దక్షిణ పీఠం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర శంకరాచార్య స్వాగత కమిటీ చైర్మన్ చిల్లప్ప లక్ష్మీరాజం సమక్షంలో నిర్వహించడం, గో ధ్వజ్ స్థాపన భారత యాత్ర 2024 అక్టోబర్ 9న రవీంద్రభారతిలో జరుగుతుందని, ఈ కార్యక్రమానికి పరమ పూజ్య జగద్గురు శంకరాచార్య స్వామి, అవి ముక్తేశ్వర నంద సరస్వతి- 1008 హాజరవుతారని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు, సంఘ నాయకులు ఆలూరిలు, ఒక ప్రకటనలో తెలిపారు .సనాతన ధర్మంలో వేదాలు ఉపనిషత్తులు పురాణాలు ఇతర ధర్మ శాస్త్రాలలో గోవు మహిమాన్వితంగా చెప్పబడిందని, గోవును ఒక ప్రాణిగా కాకుండా తల్లిగా గౌరవించడం భారతజాతి లక్షణం అని అన్నారు. ఇది సనాతన హిందువుల పవిత్రమైన విశ్వాసమని ఆధ్యాత్మికత, ఈ ఆధ్యాత్మికత విశ్వాసాన్ని నిలబెట్టేందుకు రాజ్యాంగం చట్టాలలో గోవును రాష్ట్ర జాబితా నుండి కేంద్ర జాబితాకు మార్చి గోమాత కు జాతీయమాతగా గౌరవం ఇవ్వడం గోహత్యను నిలిపివేసే భారతదేశాన్ని నిర్మించేందుకు గో ప్రతిష్ట ఆందోళన దేశవ్యాప్తంగా నడుస్తుందని వారు వివరించారు. ఇట్టి కార్యక్రమానికి పరమ పూజ్య జగద్గురువు శంకరాచార్య స్వామి అభిముక్తేశ్వరానంద సరస్వతి- 1008 హాజరవుతారని పేర్కొన్నారు. గో ప్రతిష్ట ఆందోళనను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పూజ్య శంకరాచార్య అముక్తేశ్వరానంద జి 14 మార్చి నుండి 28 మార్చి 2024 వరకు గోవర్ధన్ నుండి ఢిల్లీ వరకు పాదయాత్ర చేశారని పూజ్య శంకరాచార్య, అవిముక్తేశ్వరనంద నేతృత్వంలో గో ప్రతిష్ట యాత్ర 22 సెప్టెంబర్ నుండి 26 అక్టోబర్ వరకు జరుగుతుందన్నారు. ఇందులో భారతదేశంలోని 37 రాష్ట్రాల రాజధానుల్లో గో-ధ్వజాన్ని ప్రతిష్టించబడుతుందని అందులో భాగంగా తొమ్మిదవ తేదీ అక్టోబర్ 9 రవీంద్ర భారతి వేదికగా మధ్యాహ్నం 12 గంటల నుండి ఈ కార్యక్రమం జరుగుతుందని గో ప్రేమికులు హిందువులు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వక్కలంక శ్రీనివాసరావు, ఆలూరిలు సంయుక్తంగా కోరారు.

# అర్హులకే బ్యాక్ లాగ్ ఉద్యోగాలు ఇవ్వాలి

- దొడ్డిదారిన భర్తీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి
- గ్రాడ్యుయేట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నల్లవెల్లి భరత్



సైఫాబాద్/మేజర్ న్యూస్: రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో భర్తీ చేస్తున్న బ్యాక్ లాగ్ ఉద్యోగాలను అర్హులకే ఇవ్వాలని, తెలంగాణ గ్రాడ్యుయేట్ అసోసియేషన్, రాష్ట్ర కార్యదర్శి. నల్లవెల్లి భరత్ డిమాండ్ చేశారు.
ఆదివారం సైఫాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ వివిధ శాఖలలో ఏర్పడిన ఖాళీలను నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాల్సిన అధికారులు నిబంధనలు పాటించకుండా, అక్రమ మార్గం లో బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయడానికి సన్నా హాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.
దీనివల్ల నిరుద్యోగ యువతకు తీరని నష్టం చేకూరుతుందని,గతంలో నిర్మల్ మున్సిపల్ లో ఏకంగా 44 బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇదే అంశం పత్రికల్లో సైతం రావడం జరిగిందని గుర్తు చేశారు. కరీంనగర్ బీఆర్ఎస్ సోదరుని కూతురుకి తెలంగాణ జెన్కోలో ఎగ్జామ్ రాయకుండానే ఆమెకి %ూజు% పోస్ట్ ఇచ్చినట్లు జెన్కో ప్రభాకర్ రావుపై ఆరోపణలు ఉన్నాయని అన్నారు.దానిపై నేటివరకు ఎటువంటి చర్యలు ప్రభుత్వం తీసుకోలేదన్నారు. నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటుంటే నాయకుల బంధువులకు మాత్రం ఎగ్జామ్ రాయకుండానే ఉద్యోగాలు ఇస్తున్నారని మండిపడ్డారు.నిరుద్యోగులకు చెందాల్సిన పోస్టులను అనర్హులకు కట్టబెట్టినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఇప్పటికైనా ప్రభుత్వం దొడ్డిదారిన జరిగే బ్యాక్ లాగ్ నియామకాలను అడ్డుకొని, నిరుద్యోగ యువతకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు శోభన్ బాబు, మొగిలి ,బంజారా గిరిజన సమైక్య రాష్ట్ర ఇంచార్జ్ శ్రావన్ నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ నాయక్ పాల్గొన్నారు.

# 'రోబోటిక్' శస్త్రచికిత్సలతో విప్లవాత్మక మార్పులు

**• ఇది ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుంది • కీళ్ల చికిత్సకు అత్యాధునిక పద్ధతులు**

**• అపోలో హాస్పిటల్ సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ మితిన్ ఆచి**

**• ఆర్థోప్లాస్టీ ఆర్థోస్కోపీ సమ్మిట్ 2024 నిర్వహణ**




హైదరాబాద్, 22 సెప్టెంబర్ 2024: 'రోబోటిక్' తో శస్త్రచికిత్సలు విప్లవాత్మక మార్పులకు నాందిగా చెప్పవచ్చని అపోలో హాస్పిటల్ సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, ఏఏఎస్ కోర్సు డైరెక్టర్ డాక్టర్ మితిన్ ఆచి తెలిపారు. ఇది ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుందన్నారు. కచ్చితమైన వైద్య సేవలకు ఆస్కారం ఉంటుందన్నారు. అపోలో హాస్పిటల్స్, అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ తో కలిసి తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ (టీఓఎస్ఏ), ట్విన్ సిటీస్ ఆర్థోపెడిక్ సొసైటీ (టీసీఓఎస్) ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్లోని అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ లో 8వ ఆర్థ్రోప్లాస్టీ ఆర్థ్రోస్కోపీ సమ్మిట్ 2024 (ఏఏఎస్) నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రోబోటిక్ శస్త్రచికిత్స దీర్ఘకాలిక సమర్థత ఇంకా పరిశోధనలో ఉందన్నారు. హిప్ రీప్లేస్మెంట్ సమయంలో కచ్చితమైన కప్ పొజిషనింగ్లో, తీవ్రమైన మోకాలి వైకల్యాలు నిర్వహించడంలో దీని ప్రయోజనాలు కాదనలేనివన్నారు. ఈ పురోగతి అధునాతన చికిత్సా ఎంపికలను మరింత సరసమైనదిగా చేస్తాయన్నారు. పెద్ద సంఖ్యలో రోగులకు అందుబాటులోకి తెస్తుందన్నారు. ఇది కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలో సమూల మార్పులకు కారణమవుతుందని తెలిపారు. కీళ్ల సంరక్షణలో అత్యాధునిక పురోగతిని ఈ సమ్మిట్ గుర్తించిందన్నారు. కీళ్లనొప్పులు రాకుండా నిరోధించే లక్ష్యంతో మోకాలిలోని మృాఎదులాస్థి గాయాలకు సంబంధించిన కీళ్ల మార్పిడిలో రోబోటిక్స్ పాత్రపై అంతర్దృాఎష్టులు ఉన్నాయన్నారు. ఈ చర్చలు జాయింట్ ప్రిజర్వేషన్లో అత్యంత అధునాతన పద్ధతులను, భుజం శస్త్రచికిత్సలో కనిష్టంగా ఇన్వాసివ్ కీహోల్ విధానాలను కవర్ చేశాయన్నారు. సీనియర్ సర్జన్ రోబోట్కి సమానమైన ఫలితాలు ఇస్తారని సెమినార్ అభిప్రాయపడిందని తెలిపారు. రోబోల తయారీ, సేకరణ ఖర్చులను తగ్గించుకోవడానికి మేకింగ్ ఇన్ ఇండియా ఉత్తమ మార్గం అన్నారు. భవిష్యత్తులో ఆస్టియో ఆర్థరైటిస్ను నిరోధించడానికి నమ్మదగినదనవన్నారు. స్వల్పకాలిక ఫలితాలలో నిరూపించబడ్డాయని తెలిపారు. దీర్ఘకాలిక ఫలితాలు ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్ సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, ఏఏఎస్ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎన్ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర బోధనా వ్యాయామం యువ ఆర్థోపెడిక్ సర్జన్లకు విజ్ఞానం, నైపుణ్యాలు రెండింటిపై మార్గనిర్దేశం చేయడానికి రూపొందించబడిందని తెలిపారు. సరైన శస్త్రచికిత్స సూచనలు గుర్తించడంలోనూ నైపుణ్యం సాధించడంలోనూ అన్నారు. విద్యార్థులకు శస్త్రచికిత్స కచ్చితత్వం, నైపుణ్యాన్ని పెంపొందించడంలో సహాయపడిందని తెలిపారు. ఈ సంవత్సరం సమ్మిట్ మోకాలి లేదా తుంటి మార్పిడి శస్త్రచికిత్సలు అవసరం లేకుండా కీళ్ల సమస్యలకు చికిత్స చేయడానికి వినూత్న విధానాలపై దృాఎష్టి సారించిందన్నారు. ఈ చర్చలు కీళ్ల మధ్య మృాఎదులాస్థిని పునరుత్పత్తి చేయడానికి సంచలనాత్మక పద్ధతులను అన్వేషించాయని చెప్పారు. ఇన్వాసివ్ విధానాలు లేకుండా నిర్వహించే రోగులకు ఉపశమనాన్ని అందిస్తాయని చెప్పారు. జాయింట్ రీప్లేస్మెంట్ అనివార్యమైన సందర్భాల్లో సమ్మిట్ రోబోటిక్-సహాయక శస్త్రచికిత్సలలో తాజా పురోగతులను పరిశోధించిందని తెలిపారు. వాటి ఫలితాలను మరియు ప్రయోజనాలను సాంప్రదాయ పద్ధతులతో పోల్చింది. ఆర్థోపెడిక్ కేర్ యొక్క సరిహద్దులను అధిగమించడం, రోగులు వేగంగా కోలుకోవడం మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమానికి రెండు వందల యాభై మందికి పైగా ఆర్థోపెడిక్ సర్జన్లు, అనేకమంది యువ ఆర్థో ప్రొఫెషనల్స్ హాజరయ్యారు. యాభై ఆర్థోపెడిక్ ప్రక్రియలు, విధానాలు జాతీయ, స్థానిక అధ్యాపకులచే అందించబడ్డాయి.

# ప్రేమించడమే అన్నిటికన్న పెద్ద ధర్మం-స్వామి జితేంద్రియ మహరాజ్జీ





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నగరంలోని గౌడియా మఠ్లో మూడు రోజులపాటు జరిగే "ధర్మ సమ్మేళనం"కు ఆపూర్వ ఆదరణ లభించింది. ఈ ధర్మ సమ్మేళనం కార్యక్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి ఎందరో మహాత్ములు తరలివచ్చి తమ తమ అభిప్రాయాలను,ఆవేదనను వ్యక్తంచేశారు. ఈ ప్రారంభ ధర్మ సమ్మేళనం కార్యక్రమంలో స్వామి జితేంద్ర మహరాజ్జీ మాట్లాడుతూ ఇతరులకు కష్టాలను పెట్టెదియే హింస అంటారని,అందుకే ఇతరులకు కష్టపెట్టని వాటినే అహింసా అని చెబుతారన్నారు. ఇతరులను ఆదుకుని,ప్రసన్నం చేసుకునే కార్యక్రమాన్నే ప్రేమ అంటారని ఆయన వివరించారు. ఈ ప్రేమ తల్లిదండ్రులద్వారా వస్తోందని,దీన్నే మాతృ ప్రేమ అంటారని,ఈ ప్రేమ దేశంకోసం వెచ్చిస్తేనే దేశంమీద ప్రేమ అంటారన్నారు. ఇదే ప్రేమను దేవుడిమీద చూపితే,దాన్ని భగవత్ ప్రేమ అంటార ని,అప్పుడు మనం భగవంతుడిని ప్రేమిస్తామో,దాని ఉద్దేశ్యం మనం యావత్తు లోకంలోనున్న అన్ని జాతి వర్ణ,దేశంలోని ముఖ్యులచే ప్రేమించబడతారన్నారు. ఇంతేగాక భగవంతుడిని ప్రేమించడంలో ఉద్దేశ్యం,సంసారంలోని అన్ని ప్రాణినుంచి ప్రేమ కలిగిపోతుందన్నారు. స్వామి విష్ణు మహరాజ్జీ ప్రసంగిస్తూ ఏవరైతే భగవంతుడిని ప్రేమించే వ్యక్తి తనవైపు నుంచి పూర్తి చేష్ట చేయాలని,లోకంలోని అన్ని ప్రాణులు సన్మానం పొందుతార న్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉస్మానియా యూనివర్సిటీ సంస్కృతం విభాగం ప్రొఫెసర్ ఏ. రాహుల్జీ మాట్లాడుతూ సమాజంలో ప్రేమ, భక్తిలు ఎంతో ప్రభావశాలి ప్రచార్ శ్రీ చైతన్య మహాప్రభుజీ ఏమన్నారంటే ధర్మ,కామ,మోక్షలు ప్రేమ భాషగా అర్థం చేసుకునేవారే సర్వోత్తమ్ గ్రంథం మహాభారతమని ఆయన చెప్పారు. మహాభారతం విశ్వంలోని అన్ని ధర్మాలకన్న ఈ గ్రంథం ఎంతో గొప్పదని,మహాభారతాన్ని స్వయంగా లోకాధిశుడు అయిన శ్రీకృష్ణ భగవానుడు బోధించిన గ్రంధమని,ఈ గ్రంథంలో లక్ష శ్లోకాలు ఉన్నాయన్నారు. సంస్థ కార్యదర్శి స్వామి జితేంద్రీయ మహారాజ్జీ మాట్లాడుతూ ఈ ధర్మ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 9.00 గంటలనుంచే మధ్యాహ్నం 1.00 గంటలవరకు విశాల్ రథ్ యాత్రను ఎంతో దేదివ్యభరితంగా శ్రీకృష్ణుడి సుందరమైన రథంలో ప్రతిష్టించి,పురవీధులగుండా భారీ ఊరేగింపును నిర్వహించగా, బస్తీవాసులు విశాల్ రథ్కు బ్రహ్మరథంపట్టి,శ్రీకృష్ణ భగవానుడిని ఎంతో భక్తిభావంతో దర్శించుకుని,భక్తి తన్మయంలో మునిగిపోయారు.

# మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజిగూడలో శ్రీదేవి శరన్నవ రాతలు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : మరకత శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం ఖానాజిగూడ లో 3, అక్టోబర్ నుండి 12, అక్టోబర్ వరకు శ్రీ దేవి శరన్నవ రాతులను నిర్వహించునున్నట్లు ఆలయ వ్యవస్థపాకులు డాక్టర్ మొత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. అత్యంత అరుదైన మరకతం తో బడిన స్వామివారి కి బుధవారం ,ఆదివారం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఈ సందర్భంగా అన్నప్రాసద వితరణ లో పాల్గొన్న భక్తులకు వేద ఆశీర్వచనాలు తెలువుతూ సాంప్రదాయబద్ధంగా వారికి స్వామి వారి దయ ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలు ప్రాప్తిచాలని కోరడం జరుగుతుందని వివరించారు..శ్రీదేవి శరన్నవరాత్రులు 3 -10- 24 గురువారం నుండి 12- 10 -24 శనివారం వరకు మరకత శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరుగుతున్నందున,,శ్రీదేవి శరన్నవరాత్రులలో దీక్షగా 10 రోజులపాటు, కుంకుమార్చనలు ,108 సార్లు చండీ సప్తశతి పారాయణాలు, చండీ హోమాల లో పాల్గొన్న భక్తులకు మరకత గణపతి లాకెట్టు, సిల్వర్ డాలర్ ప్రసాదంగా ఇవ్వబడుతుందని ఆయన తెలియపరిచారు. పాల్గొనేభక్తులు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని, భక్తులను కోరారు . ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకోసం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ స్కీమ్ చెల్లింపుకు చివరి తేది ఈనెల 25



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః 2024-25 విద్యా సంవత్సరానికి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకోసం నేషనల్ మీన్స్ -కమ్- మెరిట్ స్కాలర్షిప్ స్కీమ్ పరీక్షకోసం పరీక్ష రుసుం చెల్లింపుకోసం ఈనెల 25న చివరి తేదిఅని,ఈ స్కీమ్ పరీక్షలో పరీక్ష రుసం చెల్లించుకోలేని విద్యార్థులు ఈ అవకాశాన్ని సకాలంలో పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఆర్. రోహిణి ఓ ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం తమ అధికారిక వెబ్సైట్ను సంప్రదించాలని ఆమె కోరారు.

# ఘనంగా 'వినయ్' జన్మదిన వేడుక



మౌలాలి, మేజర్ న్యూస్: వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్ తన జన్మదిన వేడుకను ఆదివారం ఘనంగా జరువుకున్నారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు దివ్యాంగుల ఆనందోత్సాహాల నడుమ ఆయన కేక్ కట్ చేసి, వారికి తినిపించారు. పలువురు దివ్యాంగులు ఆయనను పూలబొకే, శాలువా తో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్ష లు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ..వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, వారి సంక్షేమం కోసం తన శాయశక్తులా పని చేస్తానని స్పష్టం చేశారు. తన జన్మదిన వేడుకను ఇంత ఘనంగా నిర్వహించటమే కాకుండా, తమ స్వంత డబ్బులతో పేదలకు అన్నదానం చేసిన తోటి దివ్యాంగులను ఆయన అభినందించా రు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృాఎతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, వెంకటేష్, రజిత, శోభ, జ్యోతి, విజయ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర జాతీయ-అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు 25వ తేది చివరి గడువు-జిల్లా యువజన క్రీడా అధికారి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వి.సి. అండ్ ఎం.డి.వారి సూచనలమేరకు హైదరాబాద్ జిల్లాకు చెందిన రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రీడాకారులనుంచి క్రీడా ప్రతిభ వివరములను ,సర్టిఫికేట్లు,ఆధార్ కార్డు,రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలను జతచేసి,వారి కార్యదర్శులు,శిక్షకులు,వ్యాయమ ఉపాధ్యాయాలద్వారా ధ్రువీకరించి,ఈనెల 25వ తేది సాయంత్రం 5.00 గంటలలోపు జింఖానా గ్రౌండ్స్లోని జిల్లా యువజన,క్రీడా కార్యాలయంలో సమర్పించాలని హైదరాబాద్ జిల్లా యువజన ,క్రీడా అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు ఎస్.రవి (డిఈఓ) ఫోన్ 9293312848,పి.శ్రీనివాస్మూర్తి (అసిస్టెంట్ మేనేజర్) ఫోన్ నెం.9866305212, సిహెచ్.కె. కృష్ణమోహన్రావు (సూపరింటెండెంట్) ఫోన్ 9985348889 అనే నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.



కాప్రా,మేజర్ న్యూస్..పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలందించడమే లక్ష్యంగా కృాఎషి చేస్తుందని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ కృాఎష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. అదివారం హెచ్ బికాలనీ డివిజన్ డబుల్ బెడ్ రూం డిగ్నిటి హౌసింగ్ కాలనీలో లయన్స్ క్లబ్ ఆఫ్ బాగ్యనగర్ గ్రీన్ సిటీ,లయన్స్ క్లబ్ ఆఫ్ తెలంగాణ మెడికల్ అసోసియేట్స్ సంయుక్త అద్వర్యంలో కాలనీ ప్రతినిధి బోడ నరేష్,రమేష్ లు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ పస్ట్ వైస్ గవర్నర్ ఇన్నారెడ్డి,రెండవ వైస్ గవర్నర్ కళ్లెం కృాఎష్ణారెడ్డి,ప్రోగాం కన్వీనర్ డిస్టిక్ పివిస్టీ ఫోరం మంద సురేష్ కుమార్,మాజీ కార్పోరేటర్,లయన్స్ క్లబ్ సభ్యులు పావని మణిపాల్ రెడ్డి,వంజరి ప్రవీణ్ లతో పాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గోన్నారు.

# నగరానికి చెందిన ఇద్దరు అగ్రశ్రేణి నేత్ర వైద్యుల ఘనత





హైదరాబాద్, మేజర్ న్యూస్ : డా. సంతోష్ జి. హొనావర్ నగరం యొక్క అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన నేత్ర వైద్యుడు భారతదేశంలోని నేత్ర వైద్యంలో స్టాన్‌ఫోర్డ్ పరిశోధకుల జాబితాలో వరుసగా నాల్గవ సంవత్సరం అగ్రస్థానంలో ఉన్నారు. 2024 సంవత్సరానికి సంబంధించిన ర్యాంకింగ్‌లను స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం మరియు ఎల్సెవియర్ల నిపుణుల బృందం ప్రకటించింది, 2023లో వారి పని ప్రభావం ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా టాప్ 2% పరిశోధకులనుండి ఈ జాబితాను సిద్ధం చేసింది.డాక్టర్ సంతోష్ జి. హొనవర్ ఆల్ ఇండియా ఆప్తాల్మోలాజికల్ సొసైటీ (AIOS) గౌరవ కార్యదర్శి, హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సైట్ ఐ హాస్పిటల్‌లో ఆప్తాల్మిక్ ప్లాస్టిక్ సర్జరీ మరియు ఓక్యులర్ ఆంకాలజీ డైరెక్టర్, హైదరాబాద్‌లోని ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ మాజీ అసోసియేట్ డైరెక్టర్ మరియు ఇండియన్ జర్నల్ ఆఫ్ ఆప్తాల్మాలజీకి గత ఎడిటర్.UKలోని రాయల్ కాలేజ్ ఆఫ్ ఆప్తాల్మాలజిస్ట్స్ అందించే అత్యున్నత గౌరవమైన గౌరవ ఫెలోషిప్‌ను అందుకున్న భారత ఉపఖండం నుండి ఏకైక నేత్ర వైద్యుడు ఈయన . డాక్టర్ సంతోష్ జి. హొనవర్ ఈ రంగానికి తన జీవితకాల సేవల ఆధారంగా స్టాన్‌ఫోర్డ్ జాబితాలో రెండవ స్థానాన్ని కూడా కలిగి ఉన్నారు. ఆయన 15000 కంటే ఎక్కువ అనులేఖనాలను కలిగి ఉన్నాడు మరియు H- 66 సూచిక(పరిశోధన పనితీరు మరియు దాని సమర్థత) కలిగి ఉన్నాడు.

హైదరాబాద్‌లోని ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపక-ఛైర్మన్ డాక్టర్ గుళ్లపల్లి ఎన్. రావు కెరీర్-లాంగ్ ఇంపాక్ట్ కేటగిరిలో భారతదేశంలో నేత్ర వైద్యంలో పరిశోధకుల జాబితాలో అగ్రగామిగా ఉన్నారు. భారతదేశంలో అత్యంత గౌరవనీయమైన నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ రావు తన అత్యుత్తమ విజయాలకు పద్మశ్రీతో సత్కరించారు. అదనంగా, అతను మాజీ సెక్రటరీ-జనరల్ మరియు ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ బోర్డు ఛైర్‌గా పనిచేశాడు, నివారించదగిన అంధత్వాన్ని తొలగించడానికి ప్రపంచ చొరవలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. అమెరికన్ సొసైటీ ఆఫ్ క్యాటరాక్ట్ మరియు రిఫ్రాక్టివ్ సర్జరీ ద్వారా డాక్టర్ రావు నేత్ర వైద్య హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి కూడా చేర్చబడ్డారు. AIOS(ఆల్ ఇండియా ఆప్తాల్మోలాజికల్ సొసైటీ) అధ్యక్షుడు డాక్టర్ సమర్ బసక్, స్టాన్‌ఫోర్డ్ జాబితాలో ఉన్న భారతీయ పరిశోధకులకు తన అభినందనలు తెలిపారు.ఆల్ ఇండియా ఆప్తాల్మోలాజికల్ సొసైటీ 26000 మంది సభ్యులతో ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద నేత్ర వైద్యుల వృత్తిపరమైన సంస్థ. యాభై-ఐదు మంది భారతీయ నేత్ర వైద్యులు 2023లో వారి పని యొక్క ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే, ప్రపంచ పరిశోధకులలో టాప్ 2% జాబితాలో ఉన్నారు. ప్రపంచంలోని టాప్ 2% పరిశోధకుల జాబితాలో 27 మంది భారతీయ నేత్ర వైద్య నిపుణులు కెరీర్-దీర్ఘ ప్రభావం లో ఉన్నారు.

# నదులు, జలాశయాల సంరక్షణ అందరి భాద్యత : ప్రొఫెసర్. వేదకుమార్



సైఫాబాద్/మేజర్ న్యూస్ : నదులు, జలాశయాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతఅని, మన నదులను కాపాడుకోవడానికి చేయి చేయి కలుపుదాం" ప్రపంచ నదుల దినోత్సవాన్ని, పురస్కరించుకుని ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్, సివిల్ సొసైటీ గ్రూప్స్, ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాద్, సెయింట్ ప్యాట్రిక్స్ హైస్కూల్, సరూర్ నగర్, ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్, హిమాయత్ నగర్, హైదరాబాద్ ఆధ్వర్యంలోఆదివారం "కృష్ణానది ఉపనది వెంబడి నడకను" శామీర్ పేట లేక్ కెనాల్ టెడ్ వద్ద, మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా, తెలంగాణలోని ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంటాక్ జాతీయ పాలకమండలి సభ్యుడు ప్రొఫెసర్ వేద కుమార్ మణికొండఅధ్యక్షత వహించారు. కార్యక్రమానికి అతిథిగా ప్రముఖ చరిత్రకారుడు శ్రీ ద్యావనపల్లి సత్యనారాయణ, ట్రైబల్ మ్యూజియం, ఉప సంచాలకులు ఆహ్వానించబడ్డారు. గోదావరి జలాల పరిరక్షణ విభాగం కన్వీనర్ శామీర్ పేట సరస్సు పరిరక్షణ ఉద్యమకారుడు రవీంద్రారెడ్డి, సుభాష్ రెడ్డి, పర్యావరణవేత్త, నరహరి పర్యావరణవేత్త పాఠశాల యాజమాన్య ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎఫ్ బీహెచ్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శోభాసింగ్ చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభమైంది.ప్రపంచ నదుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రొఫెసర్ వేదకుమార్ మణికొండ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ బాబూఘాట్ వద్ద సంగమించే ఈఎస్ఏ, మూసీ నది చరిత్రను, కృష్ణానది వద్దేపల్లి వద్ద తన ప్రయాణాన్ని మరింత ముందుకు సాగేలా ఆయన సభకు వివరించారు. ఉస్మాన్ సాగర్ సరస్సు, హిమాయత్ సాగర్ సరస్సు రిజర్వాయర్ల నిర్మాణం గురించి వివరించారు. నదులను పరిశుభ్రంగా ఉండాల్సిన బాధ్యత ఒక్క ప్రభుత్వంపైనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని నదులు, జలవనరులను కాలుష్యం నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరసమాజం, పై ఉందని గుర్తు చేసారు.

# ఎస్సి. ఎస్టీ వర్గీకరణ. క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా ఈ నెల 30న తెలంగాణ సచివాలయం ముట్టడి

## ఎస్సి, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి.చైర్మన్ వడ్లమూరి

సైఫాబాద్/మేజర్ న్యూస్ : వర్గీకరణకు వ్యతిరేకంగా 30న సచివాలయం ముట్టడి జరుపనున్నట్టు దళిత బహుజన పార్టీ, జాతీయ అధ్యక్షులు, పోరాట సమితి జాతీయ చైర్మన్, సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ వెల్లడించారు. ఆదివారం కార్యాలయం లో ఈ మేరకు ముట్టడి కరపత్రాలను విడుదల చేసారు.కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు ను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. వర్గీకరణ. క్రిమిలేయర్ అమలు కోసం ఏర్పాటు చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రులు కమిటీ రద్దు చేయాలన్నారు. సెప్టెంబర్ 30 న ఉదయం 11 గంటలకు సచివాలయం ఎదుట నిరసన. ఆందోళన ముట్టడి కార్యక్రమంచెప్పడతామని హెచ్చరించారు. మధ్యాహ్నంభాషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సమావేశం జరుగుతుందని కృష్ణ స్వరూప్ తెలిపారు. రాష్ట్ర లో దళితులను రాజ్యాధికారం లోనికి రానీయకుండా.. అడ్డుకోవడం కోసమే వర్గీకరణ పేరుతో దళిత జాతుల పైన సామాజిక దాడి చేస్తున్నారని ఆరోపించారు. చేసారు.

గత పదేళ్లు గా ఎస్సీ. ఎస్టీ ఉప ప్రణాళిక అభివృద్ధి నిధులు రెండు లక్షల కోట్ల రూపాయలు ఈ దోపిడీ మనువాద పాలకులు దోచుకున్నారన్నారు. రాజ్యాంగం



కల్పించిన విద్యా. ఉద్యోగ. ఉపాధి. జీవన సామాజిక హక్కులను కాంగ్రెస్. బీజేపీ కేంద్ర. రాష్ట్ర సర్కార్ లు కా లరాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. వర్గీకరణ వద్దు. రాజ్యాధికారం కావాలన్నారు. కార్యక్రమం లో మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి వాడాల. భాస్కర్. తెలంగాణ బేగరి సంక్షేమ సంఘము అధ్యక్షులు పి. సుచంద్ర దళిత బహుజన పార్టీ గ్రేటర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



సైఫాబాద్/మేజర్ న్యూస్ :స్నేహం, సిద్ధాంతం, సహజ త్వం, సమానత్వం, సౌభ్రాతృ త్వం, ఉద్యమ చైతన్యం, అభ్యుదయ ఆచరణల అంతిమ విజయ మే మార్క్సిజమని నమ్మిన దివంగత సి పి ఎం అగ్ర నాయకులు సీతారాం. ఏచూరి చరిత్ర లో నిలిచి పోతారని భారత జాతీయ లోక్ దళ్ పార్టీ. జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర. అధ్యక్షులు. పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు గుర్తు చేశారు.

# హైద్రాబాద్‌లో సందడి చేసిన ప్రముఖ టాలీవుడ్ హీరోయిన్ కీర్తి సురేష్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2 ఫెమిన ప్లాంట్ స్టూడియో లజారీ సెలూన్, శిఖర క్లినిక్స్ ను ప్రముఖ హీరోయిన్ కీర్తి సురేష్ ప్రారంభించారు. ఈ సెలూన్ లో అందిస్తున్నా బ్యూటీ సర్వీస్ లను అడిగి తెలుసుకున్నారు. కొత్త గా అందుబాటులోకి వస్తున్న స్కిన్ సర్వీస్ లు, హెయిర్ కేర్ సర్వీస్ లను అందిస్తున్నట్టు తెలిపారు హీరోయిన్ కీర్తి సురేష్. స్కిన్ కేర్ కోసం తను ఎంతో శ్రద్ధ తీసుకుంటానని.. హోమ్ రేమిడిస్ కు ప్రాధాన్యత ఇస్తున్నారు. హైద్రాబాద్ సిటీ లో ఇలాంటి లక్షరీ సలోన్ సర్వీస్ ల తో ఫేమినా ప్లాంట్ ప్లాంట్ సెలూన్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు కీర్తి సురేష్. హెయిర్, స్కిన్ అండ్ బాడీ సర్వీస్ లను అందిస్తున్నా ట్టు తెలిపారు. ఫౌండర్ సీఈఓ కళ్లెం రగవెందర్ర్ రెడ్డి, సి.ఓ .ఓ శిరీష్ ఆలపాటి. సెల్లింగ్ లో లేటెస్ట్ హెయిర్ కేర్ అండ్ స్కిన్ కేర్ తో పాటు లగ్జరీ సర్వీసుల తో అస్తోటిక్ స్టూడియో ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు నిర్వాహకులు రాఘవేంద్ర. దేశంలో ఇప్పటికే 30 బ్రాంచ్లను కలిగిన ఫెమినా ప్లాంట్ సలోన్ హైదరాబాద్లో తమ మొదటి స్టోర్ ను లాంచ్ చేసినట్లు తెలిపారు.

# తెలంగాణ తారమ్మ

ప్రముఖ చిత్రకారుడు శిరంశెట్టి ఆనంద్(సూర్యాపేట) 'తెలంగాణతారమ్మ' అంటూ కనువిందైన చిత్రాన్ని అందించారు. 'ఒయ్యారపు నడు వొంపు ,నాజూకు తారమ్మ తంగేడు పూలు, పాలపిట్టను చేతబట్టి,ఓని కొంగు జమ్మి చెట్టు ముల్లుకు చుట్టుకోగా అందాల జింకను చూస్తున్నట్లు' చిత్రాన్ని ఆవిష్కరించారు! -ముషీరాబాద్/ రవీంద్రభారతి,మేజర్‌న్యూస్



# హిందుత్వంపై వ్యంగాస్త్రాలు వద్దు : వి.హెచ్.పి



సోమాజిగూడ/మేజర్ న్యూస్:హిందూ విశ్వాసాల పై నమ్మకం లేని వ్యక్తులు తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం వివాదంలో తలదూర్చడం ఏ మాత్రం క్షమార్హం కాదని వి.హెచ్.పి తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి అన్నారు. తిరుపతి లడ్డు ప్రసాదం కలుషితంపై నటుడు ప్రకాష్ రాజ్ వ్యంగంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. చిన్న విషయాన్ని పెద్దది చేసి, ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయవద్దు అంటూ ప్రకాష్ రాజ్ మాట్లాడడం తగదని ఆదివారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం విషయంలో కవ్వింపు చర్యలకు దిగి పరువు తీసుకోవద్దని ఘాటుగా స్పందించారు. ఇది రాజకీయ విమర్శలకు సంబంధించిన అంశం కాదని హితవు పలికారు.

తప్పును కప్పిపుచ్చే విధంగా మాట్లాడటం తప్పును ఒప్పుకున్నట్టే అవుతుందనీ, అదేవిధంగా దోషులకు మద్దతిస్తున్నట్టు అర్థం చేసుకోవాల్సి వస్తుందనీ ఆయన పేర్కొన్నారు. హిందూ దేవి దేవతలపై విశ్వాసం లేని వ్యక్తులు అసలు ఈ విషయంలో ఎందుకు మాట్లాడాలని నిలదీశారు. మరి కొంతమంది మాట్లాడుతూ కల్తీ చేస్తే ఏమవుతుంది.. లడ్డు ప్రసాదం తిన్న వారు ఎవరైనా చనిపోయారా అంటూ మాట్లాడటంపై ఆయన తీవ్రంగా స్పందించారు. హిందువుల విశ్వాసాలు నచ్చకపోతే మౌనంగా ఉండవచ్చు. కానీ వ్యంగంగా, ఎగతాళి చేసే విధంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రముఖులుగా చలామణి అవుతున్న పెద్దలు హిందుత్వం పై విమర్శలు చేస్తే తగిన రీతిలో జవాబు చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని బదులిచ్చారు.

పవన్ కళ్యాణ్ కు మద్దతు

దేశవ్యాప్తంగా సనాతన ధర్మ బోర్డును ఏర్పాటు చేసి, దాని ద్వారానే హిందూ దేవాలయాల నిర్వహణ కొనసాగాలనే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిప్రాయానికి విశ్వహిందూ పరిషత్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని బాలస్వామి ప్రకటించారు. హిందూ దేవాలయాలపై ఎండోమెంట్ పెత్తనం అవసరం లేదని, అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తరహాలోనే హిందూ దేవాలయాల నిర్వహణ హిందువులకే అప్పగించాలనేది తాము ఎప్పటినుంచో డిమాండ్ చేస్తూ వస్తున్నామని గుర్తు చేశారు. దేవుళ్ల పై విశ్వాసం లేని వ్యక్తులు ఈవోలుగా, బోర్డు ఛైర్మన్ లు గా ఉండటం హిందుత్వానికి తీరని ద్రోహం చేసినట్లు అవుతుందని ఆయన వివరించారు.

# 'మాంగళ్య షాపింగ్ మాల్' ప్రారంభించిన మహానటి కీర్తిసురేష్

"మీ షాపింగ్‌కు ఇక డౌట్ లేదు!!"





ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఆర్టీసీ క్రాస్ రోడ్డులో 'మాంగళ్య షాపింగ్ మాల్'ను మహానటి కీర్తిసురేష్ రిబ్బన్‌కట్ చేసి జ్యోతిప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు.మాంగళ్య షాపింగ్ మాల్ 20వ స్టోర్ ఇది.఼ షాపింగ్ మాల్ డైరెక్టర్లు పీఎన్‌మూర్తి, కాసం నమశ్శివాయ,కాసం మల్లికార్జున్,కాసం కేదరినాథ్,కాసం శివప్రసాద్,పుల్లూరు అరుణ్ అరుణ్‌కుమార్ మాట్లాడతూ తెలుగు రాష్ట్రాల్లో 12సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు 20స్టోర్‌లు ప్రారంభించామన్నారు. 2స్టోర్లు మరో వారంలో హైదరాబాద్ నగరంలో నార్సింగ్, మణికొండలో ప్రారంభించబోతున్నామని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రంలో సైతం మాంగళ్య షాపింగ్ మాల్స్‌ను ప్రారంభించబోతున్నామని వారు ఆనందంగా పేర్కొన్నారు .తమ వస్త్రాలను ఆదరిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.అధునాతన ఫ్యాషన్ డిజైన్లను అందించ డానికి ప్రధానకారణం తమ సొంత మగ్గాలపై తయారుచేయడంతో వినియోగదారులకు తక్కువ రే టుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొడపనూరి అరుణ్‌కుమార్, కార్తీక్, విశాల్, వరుణ్,ఫణి,సాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటి కీర్తిసురేష్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అధునాతన కలక్షన్స్‌తో అతిపెద్ద షాపింగ్ మాల్‌గా అవతరించిందని ఈ షాపింగ్ మాల్‌ను తాను ప్రారంభించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు .పట్టు,ఫ్యాన్సీ ,కంచి ,ధర్మవరం,ఉప్పాడ పట్టుచీరల తోపాటు అధునాతన కలెక్షన్స్‌తో కిడ్స్,ఎత్నిక్‌వేర్ మెన్స్ అండ్ ఉమెన్స్ వివాహాది శుభకార్యాలకు ప్రత్యేక వస్త్రప్రపంచం మాంగళ్య షాపింగ్ మాల్ అని కీర్తిసురేష్ తెలిపారు. సినీనటి కీర్తిసురేష్‌ను చూడడానికి ఉదయం నుండి అభిమానులు,పరిసర ప్రాంత యువతీయువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కేరింతలతో షాపింగ్ మాల్ ప్రాంతంలో పండుగ వాతావరణం కనిపించింది. కీర్తిసురేష్ అభిమానులకు విష్ చేసి సందడి చేసారు. సుమారు 1గం.కుపైగా కీర్తిసురేష్ మాంగళ్యషాపింగ్ మాల్ లో సందడి చేసారు.'మీ షాపింగ్‌కు ఇక డౌట్ లేదు' అని కీర్తిసురేష్ పేర్కొన్నారు!!

# సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు ఒక వరంగా నిలుస్తుందని జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష్యులు మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కార్మికనగర్‌కు చెందిన 8 మందికి సీఎంఆర్ఎఫ్ పథకంలో భాగంగా మంజూరు అయిన 325500 రూపయాల విలువ గల చెక్కులను ఆదివారం మాగంటి గోపీనాథ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు చోటు, బషీర్, ఘని, వినోద్, నాగరాజు, రాకేష్ , విజయ్ కిరణ్, రఘు, అరుణ్, వెంకటేష్ గౌడ్, అహ్మద్, వాజిద్, సురేందర్, అర్షద్, రమేష్ , లక్ష్మయ్య, మహిళా నేతలు స్రవంతి, సమీరా బేగం, రమక్క పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలి!

## వర్ష సూచన నేపథ్యంలో ఎండీ జూమ్ మీటింగ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావ రణ శాఖ తెలిపిన నేపథ్యంలో డైరెక్టర్లు, సీజీఎంలు, జీఎంలతో ఎండీ అశోక్ రెడ్డి జూమ్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాల వల్ల కలుషిత నీరు సరఫరా అయ్యే అవకాశమున్న తరుణంలో దానిపై ప్రధాన దృష్టి సారించాలని చెప్పారు. రిజర్వాయర్ల నుంచి సరఫరా చేసే నీటిలో తగు మోతాదులో క్లోరిన్ ఉండేలా చూసుకోవాలన్నారు. ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో నీటి నాణ్యతా పరీక్షలు నిర్వహించి, క్లోరిన్ బిల్లలు పంపిణీ చేయాలని తెలిపారు. అవసరమైతే ఆ ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.ఇప్పటికే గుర్తించిన వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో ఈఆర్టీ, ఎయిర్ టెక్ మిషన్ సేవలతో సీవరేజీ సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరచూ సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హెూళ్లను గుర్తంచి, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మ్యాన్ హెూళ్లు శుభ్రం చేసిన తర్వాత.. ఎప్పటికప్పుడు సిల్ట్ తరలించేలా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. మరో రెండు రోజులు వర్షాలుంటాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.దీంతో పాటు అక్టోబర్ 2 నుంచి చేపట్టే ఇంకుడు గుంతల నిర్మాణం/ పునరుద్ధరణ స్పెషల్ డ్రైవ్ కోసం అన్ని రకాలుగా సిద్ధం కావాలని ఆదేశించారు.

# అమెరికన్ లేజర్ ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



చందానగర్ ,మేజర్ న్యూస్ : అమెరికన్ లేజర్ ఐ ఆస్పత్రి బీరంగూడ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆదివారం రామచంద్రపురంలోని లేక్ వ్యూ అపార్ట్మెంట్ లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి దృఎష్టి లోపాలు ఉన్నవారికి కళ్ళ అద్దాలు పంపిణీ చేశారు. అనంతరం బీరంగూడా బ్రాంచ్ హెడ్ డా.రాజా గౌడ్ మాట్లాడుతూ అమెరికన్ లేజర్ ఐ ఆసుపత్రిలో కంటికి సంబంధించిన సంక్లిష్టమైన, నయం చేయలేని అన్ని వ్యాధులను ఈ కంటి ఆసుపత్రిలో వైద్యులు గుర్తించి చికిత్స చేస్తారన్నారు. అంతేకాకుండా కార్పొరేటర్ ఆసుపత్రిలో కంటే మెరుగైన, తక్కువ ఖర్చులతో చికిత్స అందజేస్తామని డా.రాజా గౌడ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు డైరెక్టర్ శివరాం,డా.స్నేహిత తదితర కంటి వైద్యులు పాల్గొన్నారు.



# కుంగ్ ఫూలో.. ప్రభాత్ యాదవ్‌కు గోల్డ్ మెడల్'



మౌలాలి, మేజర్ న్యూస్: ఉత్తర్రపదేశ్ కుంగ్ ఫూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తర ప్రదేశ్ లో ఈ నెల 19 నుంచి 21వ తేది వరకు నిర్వహించిన 15వ జాతీయ కుంగ్ ఫూ పోటీలో మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వినాయక్ నగర్ కు చెందిన అడ్ల నరేష్ యాదవ్ కుమారుడు అడ్ల ప్రభాత్ యాదవ్‌కు 'గోల్డ్ మెడల్' లభించింది. సాండా ఫైట్ (35 కిలోల క్యాటగిరి)లో ఆయన తల పడి ఈ గోల్డ్ మెడల్ ను సాధించాడు. ఈ సందర్భంగా ఆయనను నిర్వాహకులు అభినందించారు. సాండా ఫైట్ లో తాను 'గోల్డ్ మెడల్' సాధించడం ఎంతో సంతోషంగా ఉందని ప్రభాత్ యాదవ్ తెలిపారు.

# స్క్రాప్‌కే పరిమితం అయిన హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో వాహనం

## అయ్యా! కలెక్టర్‌గారు..... ప్రభుత్వ వాహనానికి మరమ్మతు పనులు చేపట్టి వినియోగించండి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆ భారీ ప్రభుత్వ వాహనం గత చాలా ఏళ్లుగా ప్రభుత్వ కార్యక్ర మాలకు,అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం కావ డానికి సకాలంలో సంఘటన స్థలానికి చేరుకోవడం లో ఆ ప్రభుత్వ భారీ వాహనం ఎంతో ఉపయో గపడింది. ఆ భారీ వాహనం అన్ని సమయాల్లో తనవంతు కీలక పాత్రను పోషించింది. ఆలాంటి ప్రభుత్వ భారీ వాహనం మరమ్మతు పనులకోసం కేవలం రూ.25వేలు ఖర్చుపెడితే,తిరిగి ఈ భారీ వాహనం ప్రభుత్వ అధికారికి అందుబాటులోకి వచ్చి,తనవంతు సేవలు అందించేందుకు ఎంతో వీలుగుతుంది. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం కేవలం రూ.25వేలు ఖర్చు పెట్టకపోవడంతో గత మూడు ఏళ్లుగా నాంపల్లిలోని హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్‌లో మూలన పడవేయడంతో, ఆ భారీ వాహనం దుమ్ము,ధూళితోపాటు వాహనం పార్ట్స్‌కూడ తిప్పుపట్టిపోయి,కడుదయనీయంగా దర్శనమిస్తుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..... హైదరాబాద్ రెవెన్యూ డివిజన్ ఆర్డీవో అధికారికోసం ప్రత్యేకం జిల్లా ప్రభుత్వ యంత్రాంగం భారీ వాహనాన్ని కేటాయించింది. ఈ భారీ వాహనం గతంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి, పలు సంక్షేమ కార్యక్రమాలు,పథకాల అమలులో,బాధితులకు తగిన ధైర్యం ఇవ్వడంలో, భూ కబ్జాలకు అడ్డు కట్ట వేయడంలో, లబ్దిదారులకు ప్రభుత్వ ఫలాలను అందజేయడంలో హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో, సకాలంలో కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎంతో అండగా నిలిచిన ఈ భారీ వాహనం,గత మూడు ఏళ్లుగా నాంపల్లిలోగల ప్రభుత్వ నాంపల్లి మండల కార్యాలయం ప్రాంగణంలో మూలనపడి ఉంది. ఈ భారీ వాహనానికి కేవలం రూ.25వేలు ఖర్చు పెట్టి,మరమ్మతు పనులు చేపడితే, ఈ భారీ వాహనం తిరిగి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు ఎంతో వీలుగుతుంది. నాడు లక్షలాది రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన ఈ భారీ వాహనంకు కేవలం రూ.25వేలు ఖర్చుపెట్టి మరమ్మతు పనులు చేయించేందుకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తగిన చొరవ తీసుకుని, వెంటనే ఈ వాహనానికి మరమ్మతు పనులు చేపట్టి,తిరిగి ప్రభుత్వ కార్యక్రమాల్లో వినియోగించేందుకు ఎంతో వీలుకలుగుతుంది. ఈ భారీ వాహనంకు తాత్కలికంగా మరమ్మతు పనులు చేపట్టే విషయంలో జిల్లా కలెక్టర్ ఏవిధంగా స్పందిస్తారో ఏదురుచూడాలి.

# ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ , క్లౌడ్ మేనేజ్మెంట్‌లో వస్తున్న మార్పుల పై టి హబ్‌లో సదస్సు

- ఈ సందర్భంగా 20 మంది మహిళా పారిశ్రామికవేత్తలను అవార్డులతో సత్కరించిన సీనిక్స్ గ్రూప్ సంస్థ
- ముఖ్య అతిథులుగా హాజరైన మాదాపూర్ డి సి పి, డా.వినీత్, ప్రముఖ ఫిట్నెస్ నిపుణులు, ఫిలోంత్రోఫిస్ట్ విద్యా సింగ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: మాదాపూర్ లో టి హబ్ లో సినిక్స్ సంస్థ ఏఐ సాంకేతిక రంగంలో వస్తున్న మార్పుల పై సదస్సు నిర్వహించారు. ఏ.ఐ క్లౌడ్ పవర్డ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ కాన్సెప్ట్ తో టెక్నాలజీ ఎలా అభివృఎద్ధి చెందుతుందో చర్చించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గా మాదాపూర్ డి సి పి, డా.వినీత్, ప్రముఖ ఫిట్నెస్ నిపుణులు, ఫిలోంత్రోఫిస్ట్ విద్యా సింగ్ హాజరయ్యారు.నూతన ఆవిష్కరణలను పెంపొందించడం మరియు మహిళా పారిశ్రామికవేత్తలకు ఏ ఐ రంగంలో అవగాహనా కల్పించేందు కు సీనిక్స్ గ్రూప్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ తో కలిసి ఏ.ఐ తో నడిచే క్లౌడ్ ట్రాన్స్ఫర్మేషన్ ఈవెంట్ను నిర్వహించారు . సదస్సులో ప్రధానంగా మహిళా ఎంటర్ ప్రెన్యూర్స్ లో స్ఫూర్తి ని కల్పించే దిశగా స్ఫూర్తిదాయకమైన చర్యలో, అమెజాన్ వెబ్ సర్వీసెస్ తో కలిసి సీనిక్స్ గ్రూప్, హైదరాబాద్లోని టి-హబ్లో ఏ.ఐ నడిచే క్లౌడ్ ట్రాన్స్ఫర్మేషన్ ఈవెంట్ను నిర్వహించినట్లు సీనిక్స్ గ్రూప్స్ సీ ఈ ఓ శ్రీహజ తెలిపారు . ఈవెంట్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు క్లౌడ్ టెక్నాలజీల యొక్క పరివర్తనాత్మక పాత్రపై దృాఎష్టి సారించిందనీ, ఇది ఎంటర్ప్రైజెస్ మరియు ఎస్.ఎం.బి. ల కోసం వ్యాపార వృాఎద్ధిని ఒకే విధంగా పెంచుతుందన్నారు.ఈ సందర్భంగా లేటెస్ట్ టెక్నాలిజీని ఆదివుచ్చుకొని ఏ ఐ , సైబర్ సెక్యూరిటీ లో కొత్త సర్వీస్ లు , ఏ ఐ విధానాలను రూపొందిస్తున్న స్టార్టప్ సంస్థలను అభినందించారు మాదాపూర్ డీసీపీ వినీత్. దేశ భద్రతలో ఏ ఐ టెక్నాలిజీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు డిసిపి వినీత్. ఇక ఈ ఏడాది ఒలింపిక్స్ లో విమెన్ అతిలెట్ దేశానికి మెడల్స్ సాధించిందని.. అన్ని రెవలుస్థన్ వువెన్ తో నే స్టార్ట్ అవుతుందన్న అన్ని రంగాల్లో మహిళ లు దూసుకుపోతున్నారనీ డి.సి.పి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనిక్స్ గ్రూప్, సీఈఓ. ఈ ఈవెంట్ యొక్క ప్రధాన ఉద్దేశం మహిళా నాయకత్వం, ఆవిష్కరణ మరియు సాంకేతిక స్వీకరణ అనే మూడు కీలక ప్రమాణాల ఆధారంగా ఎంపిక చేయబడిన 20 మంది మహిళా పారిశ్రామికవేత్తలను సత్కరించడం, వార్షిక వృాఎద్ధికి వారి వ్యాపారాల సామర్థ్యంతో పాటు వారి వ్యవస్థాపక విజయాలకు గుర్తింపు పొందిన విశిష్ట మహిళలను ఈ సందర్భంగా సత్కరించారు.సత్కరింపబడిన వారిలో రాణి, రేఖ , శ్రావ్య రావు, అనురాధ, శ్రావణి, సంగీతా మోహిత్ , అనన్య జోష్ లు వున్నారు.

# గాయత్రి నగర్‌లో ఉచిత కంటి వైద్య పరీక్షలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్ సీనియర్ సిటిజన్ భవనం నందు ఆదివారం ఉదయం 10 గం. నుండి మధ్యాహ్నం 3 గం. వరకు సీనియర్ సిటిజన్ ఫారం అధ్యక్షులు సూరిబాబు ఆధ్వర్యంలో డా.మాధవీస్ ఐ హాస్పిటల్ సంయుక్తంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత అవకాశాన్ని 79 మంది ఉపయోగించుకున్నట్లుగా అధ్యక్షులు సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఫారం అధ్యక్షులు సూరిబాబు మాట్లాడుతూ ఈ ఉచిత నేత్ర పరీక్షలను ఇంతమంది ఉపయోగించుకోవడం చాలా సంతోషంగా ఉందని, దీనికి సహకరించిన ఫారం సభ్యులకు, కాలనీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గాయత్రి నగర్ కాలనీ వాసులకు ఈ సేవలు అందించిన మాదవీస్ హాస్పిటల్ డా.మాధవీలత దంపతులకు శాలువా కప్పి అభినందించారు.



## ఫోర్త్ సిటీ ఏర్పాటుతో కల్వకుర్తి నియోజకవర్గానికి మహర్దశ

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫోర్త్ సిటి, రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణాలతో కల్వకుర్తి నియోజకవర్గానికి మహర్దశ చేకూరి ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సభులు; ఆమనగల్లు సింగిల్‌విండొ మాజీ చైర్మన్ ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం అన్నివిధాల అభివృద్ధికి ప్రతిపక్షాలు రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం డిసిసి ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్యానాయక్ , కాంగ్రెస్ జిల్లా నాయకులు మండ్లి రాములు తదితరులతో కలిసి ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కందుకూర్ మండలంలోని బేగరకంచ, ముచ్చర్ల ప్రాంతంలో ఫోర్త్ సిటీ ఏర్పాటుతో ఉమ్మడి రంగారెడ్డి, పాలమూరు జిల్లాలకు మేలు జరిగి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ కు సమాంతరంగా ఫోర్త్ సిటీని అభివృద్ధి చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి సంకల్పానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ళ నుండి దక్షిణ తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై పదేండ్లు గడిచినా అప్పటి పాలకుల వివక్ష మూలంగా ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. దశాబ్దల కాలం తర్వాత ఈ ప్రాంత నేత రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రత్యేకచొరవతో దక్షిణ తెలంగాణ అభివృద్ధికి కృషిచేస్తుంటే ఓర్వలేని కొన్ని స్వార్థ శక్తులు అసత్య, దుష్ప్రచారాలకు తెరతీసి ప్రజలను అయోమయానికి గురిచేయడం తగదని శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెంది, ప్రజలకు మేలు జరగాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజలు తిరస్కరించిన బిఆర్ఎస్ నేతల్లో మార్పు రాలేదని, అధికారం కోల్పోవడం జీర్ణించుకోలేక ఆ పార్టీ నేత కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై అక్కసు వెల్లగక్కుతున్నారని ఆయన మండిపడ్డారు. ఫోర్త్ సిటీ కాదు అది ఫోర్ బ్రదర్స్ సిటీ అని కేటీఆర్ ఎద్దేవా చేయడం ఆయన కుటిల రాజకీయాలకు నిదర్శనమన్నారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి వాస్తవాలు గుర్తించకుండా సీఎం రేవంత్, ఎమ్మెల్యే కసిరెడ్డిపై ఆరోపణలు చేయడం తగదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, సర్వే కోసం మార్కింగ్ ఇచ్చిన ప్రాంతాలలో ఎక్కడ రేవంత్ రెడ్డి కుటుంబానికి సెంటు భూమి కూడ లేదని, ఎవరైనా నిరూపిస్తే తాము దేనికైనా సిద్ధమని శ్రీనివాస్ గౌడ్ సవాల్ విసిరారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కొత్తగా ఎక్కడ భూములు కొనుగోలు చేయలేదని, త్రిబుల్ ఆర్ సర్వే చాలా ప్రాంతాల నుండి చాలా సార్లు జరిగిందని, నిర్మాణం ఎక్కడినుండి చేపట్టినా సరే భూముల కోల్పోయే రైతులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని పస్ట్ పేజ్-ప్లే గ్రౌండ్స్ లో అదివారం కాప్రా సర్కిల్ శ్రీ విశ్వ బ్రహ్మణ సంఘం అధ్వర్యంలో నిర్వహించిన శ్రీవిరాట్ విశ్వకర్మ 18వ యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మాజీ కార్పోరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు ముఖ్య అతిధిలుగా హాజరైనారు. అనంతరం నిర్వహాకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్నిఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విశ్వ శాంతి కోసం విశ్వకర్మలు ప్రతి సంవత్సరం యజ్ఞం నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున చారి ,చైర్మన్ కేశోజు లక్ష్మినారాయణ చారి,ప్రధాన కార్యదర్శి సమ్మని మురలీచారి,గౌరవ అధ్యక్షులు కేతోజు శ్రీనివాసచారి,యజ్ఞ కమిటీ అధ్యక్షులు కమ్మని సత్యనారాయణ చారి,కమ్మరి బాలకృాఎష్ణ చారి,ప్రభాకర్ చారి తదితరులు పాల్గోన్నారు.

# వ్యాసరచనలో రామ్‌చేతన్ ప్రతిభ...!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ప్రజ్ఞావికాస్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించింది. 6వేలమంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.ప్రజ్ఞాన్ ది స్కూల్-పదో తరగతి చదువుతున్న వలిపే రామ్‌చేతన్ జిల్లాస్థాయిలో ప్రథమ బహుతి పొందాడు. 500మంది జిల్లాస్థాయి బహుమతి విజేతలకు ముచ్చింతల్ ఆశ్రమంలో పోటీలు నిర్వహించారు. రామ్‌చేతన్ ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నాడు.పోటీల్లో విజేతలకు త్రిదండి చినజీయర్ స్వామి బహుమతులను,ప్రశంసాపత్రాలను అందించారు.వలిపే సత్యనీలిమ, వలిపే లక్ష్మీనరసింహారావు-విద్యార్థి తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రామ్‌చేతన్‌కు, పారెంట్స్‌కు స్వామి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజ్ఞాన్ ది స్కూల్ యాజమాన్యం అరుణ్ సూర్య, శకుంతల, నళినిలు విద్యార్థి రామ్‌చేతన్‌ను అభినందించారు.

## 'మెగాసిటీ' విశ్వేశ్వరయ్య మెమోరియల్ అవార్డ్స్ ప్రదానం...



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ :మెగాసిటీ నవ కళావేదిక ,మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 161వ జయంతిని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.వ్యవస్థాపక అధ్యక్షులు అంకినపల్లి మల్లికార్జునరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు-రాఘవ,శ్రీనాథ్, ఆర్.సాయికుమార్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 'విశ్వేశ్వరయ్య మెమోరియల్ అవార్డ్స్2024'-ప్రదానం చేసారు. బండప్రకాశ్,వకళాభరణం కృష్ణమోహన్‌రావు,దైవజ్ఞశర్మ-అతిథులుగా పాల్గొన్నారు. టి.ఆనందమూర్తి,ప్రొ.డీకే రెడ్డి,సంగం సుధీర్‌కుమార్‌లు పాల్గొన్నారు. కళ్యాణ్‌కోటంరాజు బృందం సినీసంగీత విభావరిని నిర్వహించింది. రమణాచారి వ్యాఖ్యానం అందించారు.వివిధ రంగాల్లో 24మంది ప్రతిభావంతులకు అవార్డులను ప్రదానం చేసారు.

## చెన్నంపల్లిలో ఘనంగా స్వచ్చతా ఇ- సేవా కార్యక్రమం

ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 22): ఆమనగల్లు మండలం చెన్నంపల్లి (మాలెపల్లి) గ్రామపంచాయతిలో ఆదివారం పంచాయతి కార్యదర్శి జి. ఇందిర ఆధ్వర్యంలో స్వచ్చతా ఇ-సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యువతకు పరుగుపందెం పోటీలు, చిన్నారులకు సైక్లోతాన్, రన్నింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతి కార్యదర్శి ఇందిర మాట్లాడుతూ క్రీడాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాయని, గ్రామీణ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకొని తమలోని ప్రతిభాపాఠవాలను చాటాలని కోరారు. ప్రజలంతా తమ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడంతో అంటువ్యాధులు ధరిచేరవని, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వాలు చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు భాగస్థులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశాకార్యకర్త వరలక్ష్మి, గ్రామ యువకులు రవికుమార్, యం. చెన్నకేశ్. పి.తిరుపతయ్య, యం.రామస్వామి, రామస్వామి, జె.కృష్ణ, టి. మహేష్,, బి. మహేష్, టి.జంగయ్య, శివ, శ్రీనివాసులు, శ్రీకాంత్ , గ్రామస్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 22): ఆమనగల్లు పట్టణ సమీపంలోని ప్రజ్ఞ ఉన్నత పాఠశాల 1994-95 బ్యాచ్ పదవతరగతి పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. తమ బ్యాచ్‌కు 30 సంవత్సరాలు నిండిన సందర్భంగా స్థానిక ఆలేటి నారాయణ ఫంక్షన్‌హాల్ లో పూర్వవిద్యార్థులంతా చేరుకొని ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన గురువులను వారు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి పాదపూజ నిర్వహించారు. అనంతరం తమ పాఠశాల రోజులను గుర్తుచేసుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ పబ్లిక్ పాఠశాల పూర్వ కరస్పాండెంట్ ఎం. శ్రీనివాసులు, అశోక్ రెడ్డి, గురువులు మదన్‌మోహన్ , ఉమారాణి, శాస్త్రీ, వెంకటాచారి, పూర్వ విద్యార్థులు సీతయ్య, విజయమోహన్, ఏలె శివప్రసాద్, చిన్న శ్రీను, సంతోష్ కుమార్, లావణ్య, వినీల పాల్గొన్నారు.